# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

మంగళవారం, ఫిబ్రవరి 4, 2025 | సంపుటి - 20 | సంచిక 128 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

### పరిశీలనలో ఉందన్న మంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ : ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తసీఉకుని వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇది చెక్ పెట్టనుందని తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. రోడ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. 2లో

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

### దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది

### మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్

**నిరుద్యోగ సమస్య పై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం**

**అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ**

**రాష్ట్రపతి ప్రసంగం పై ధన్యవాద తీర్మానంలో రాహుల్**

**రాహుల్ వ్యాఖ్యల పై మండిపడ్డ మంత్రి కిరణ్ రిజిజు**



తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

న్యూఢిల్లీ :

తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించ లేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడి పోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. 2లో



# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

### ఎస్సీవర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై చర్చ

**ఉదయం కేబినేట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం**

**అసెంబ్లీకి కెసిఆర్ రావాలన్న మంత్రి పొన్నం**

ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు.

హైదరాబాద్ : ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొన సాగింది. ఈ మీటింగ్‌లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహా, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. 2లో

# నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

**ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 తొలి సెషన్**

**మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మలివిడత**

**భారీగా ఏర్పాట్లు చేసిన ఇంటర్ బోర్డు**



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే 2లో

## కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

అధికారులపై చర్యలు తీసుకోవాలన్న పిల్ తిరస్కరణ

అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం సూచన



2

# ఉప ఎన్నికలకు సిద్ధంకండి

### పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు

**సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం**

**పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు**

**కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం**



హైదరాబాద్ : బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్య మన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్ లతో కూడిన ధర్మాసనం వెల్ల డించింది. ఇక, పార్టీ ఫిరా యించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలం గాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తు న్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసు కునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. 2లో

# ఢిల్లీని లూటీ చేసిన బడేమియా, ఛోటేమియా

**ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్, సిసోడియాలపై విమర్శలు**

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమన్న అమిత్ షా**



న్యూఢిల్లీ : డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలుగత పది సంవత్సరాల్లో పురోగమించాయని, కానీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సాకులు చూపుతో కేంద్రంతో పోరాడిన కారణంగా ఢిల్లీ వెనుకబడిందని భారతీయ జనతా పార్టీ అగ్ర నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జంగ్‌పురాలో ఒక బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా ఆప్ అధినేత అర్వింద్ కేజీవ్రాల్, ఆయన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను 'బడే మియాఁ, ఛోటే మియాఁ' అని పేర్కొన్నారు. వారిద్దరు ఢిల్లీని 'లూటీ చేశారు' అని ఆయన ఆరోపించారు. 2లో



## కుంభమేళాలలో జనజాతర

2లో

మిగతాది

వసంతపంచమితో పోటెత్తిన భక్తజనం

మూడంచెల భద్రతతో సమీక్షించిన అధికారులు

భక్తుల తాకిడిపై సిఎం యోగి వేకువజామునే సమీక్ష

# దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

అయితే, దీనికి సంబంధించిన అదనపు వివరాలేవీ పంచుకోలేదు. ప్రస్తుతం మన రోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు. సోషల్‌మీడియాలో రోడ్లపై వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని గడ్కరీ హెచ్చరించారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై 60 శాతం ట్రాఫిక్‌కు కార్లే కారణమని పేర్కొన్నారు. కానీ, వాటిద్వారా వస్తున్న ఆదాయం 20-26 శాతం మాత్రమే ఉంటోందని చెప్పారు. దీనికితోడు గత పదేళ్లలో కొత్తగా టోల్ ఎ÷-లాజాలు పెరగడంతో పాటు, ఛార్జీలు పెరగడం కూడా ప్రజల్లో అసంతృప్తికి కారణమని వివరించారు. 2023-24లో టోల్ రూపంలో రూ.64,809.86 కోట్లు వసూలైందని కేంద్రమంత్రి తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 35 శాతం మేర పెరిగిందని చెప్పారు. 2020-21లో సగటున రోజుకు 37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది ఈ రికార్డును అధిగమిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు.

# నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. ుూష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థీయరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి. అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

# కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

న్యూఢిల్లీ : కుంభమేళా తొక్కిసలాట సంఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఉత్తరప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ దేశ వ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీం కోర్టులో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపరమైన మార్గదర్శకత్వాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై యూపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ సంఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదే తరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనల విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలు ఇచ్చింది.

# దూకుడు పెంచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**పనామా కాలువను స్వాధీనంచేసుకుంటామని ప్రకటన**
**కీలక పరిణామాలు ఉంటాయిన హెచ్చరికలు**

వాషింగ్టన్ : బాధ్యతలు చేపట్టకముందు నుంచే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ 'పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న ట్రంప్ త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణామాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలివ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలను కుంటున్నాం. లేదా త్వరలోనే దీనికి సంబంధించి శక్తిమంతమైన చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలాఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి తాము వైదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడించారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు రాహుల్‌గాంధీ. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎన్నికలకు ముందు ఐదు నెలల్లో 70 లక్షల ఓటర్లను చేర్చారని, దీనిపై ఈసీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఐదు నెలల్లో కొత్తగా 70 లక్షల ఓటర్లు చేర్చారని.. షిర్డీలో ఒకే భవనంలో 7000 ఓటర్లను చూపించారంటూ రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పెరిగారని.. ఈసీ ఓటర్ల డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఇకపోతే ప్రధాని నరేంద్రమోడీకి, అమెరికా ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ ట్రంప్ స్వీకారోత్సవానికి ఆహ్వానంపై ఆయన ఆరోపణలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారింది. రాహుల్ వ్యాఖ్యల్ని అధికార పక్షం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలోని బిజెపి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. దేశ విదేశాంగ విధానానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రకటనలు చేయవద్దని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆహ్వానం పొందడానికి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ని అమెరికాకు పంపాల్సిన అసవరం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తూ, ఆర్థిక విధానాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. 'మేము అమెరికాతో మాట్లాడినప్పుడు, మా ప్రధానమంత్రి ఆహ్వానం కోసం విదేశాంగ మంత్రిని మూడు-నాలుగు సార్లు పంపము ఎందుకంటే మాకు పొడక్షన్ సిస్టమ్ ఉండి, మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాలపై పని చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రిని ఆహ్వానిస్తారు' అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష నాయకుడు అంత తీవ్రమైన, ఆధారాలు లేని ప్రకటనలు చేయవద్దు. ఇది రెండు దేశాల సంబంధాలకు సంబంధించిన విషయం. ఆయన దగ్గర ఆధారాలు ఉంటే, విదేశాంగ మంత్రి ఏ ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లారో చెప్పాలని సవాల్ చేశారు. రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తుతూ.. లడఖ్‌లో చైనా సైన్యం చొరబాటు గురించి ప్రధాని చేసిన వాదనలకి విరుద్ధంగా భారత సైన్యం వాదలు ఉన్నాయనడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మాట్లాడే మాటలకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి

ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

## ఢిల్లీని లూటీ చేసిన బడేమియా, ఛోటేమియా

'డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు గడచిన పది సంవత్సరాల్లో ప్రగతి సాధించాయి. ఢిల్లీ వెనుకబడింది. వారు సాకులు చెబుతూ, ఏడుపుగొట్టు పిల్ల వలె కేంద్రంతో పోరాడసాగారు' అని కేంద్ర హోమ్ శాఖ మంత్రి పేర్కొన్నారు. జంగ్‌పురా అసెంబ్లీ సీటు నుంచి బిజెపి అభ్యర్థి తార్విందర్ సింగ్ మార్వాహ్‌పై పోటీ చేస్తున్న సిసోడియాపై అమిత్ షా సరికొత్త విమర్శనాస్త్రాలు సంధిస్తూ, మద్యం కుంభకోణం సందర్భంగా జైలుకు వెళ్లిన దేశంలో ఏకైక విద్యా శాఖ మంత్రి ఆయనే అని ఎద్దేవా చేశారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు అబద్దాలు చెప్పారని, వారికి ఆయన చెత్త, విషపు నీరు, అవినీతి మాత్రమే ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. 'బడే మియాం, ఛోటే మియాం తప్పుడు వాగ్దానాలు చేసిన తరువాత ఢిల్లీని దోచుకున్నారు. వారిద్దరు ఎన్నికల్లో ఓడిపోబో తున్నారు' అని ఆయన అన్నారు. ఢిల్లీని ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దగల ఏకైక పార్టీ బిజెపి అని అమిత్ షా చెప్పార. యమునలో స్నానం చేస్తానన్న తన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయినందుకు కూడా కేజ్రీవాల్‌ను ఆయన దుయ్యబట్టారు. 'కేజ్రీవాల్ నదిలో స్నానం చేయలేదు, దానితో బిజెపి కార్యకర్తలు ఆయన కటౌట్‌ను నదిలో ముంచారు. నదిలో కాలుష్యం వల్ల కటౌట్ చాలా దెబ్బ తిన్నదని వారు గ్రహించి దానిని ఎయిమ్స్‌లో చేర్పించవలసి వచ్చింది' అని షా వ్యంగ్యోక్తి విసిరారు. యమున నది తీరాన్ని మూడు సంవత్సరాల్లో అభివృద్ధి చేస్తామని, ఢిల్లీ వాసులకు ఆయుష్మాన్ పథకం కింద ఉచిత ఆరోగ్యసేవలు అందిస్తామని బిజెపి అగ్ర నేత వాగ్దానంచేశారు. కేజ్రీవాల్ ముఖ్యమంత్రి కావడానికి ముందు ఇల్లు, కారు లేదా భద్రత వంటి అధికారపూర్వక సదుపాయాలు వినియోగించుకోబోనని వాగ్దానం చేశారని ప్రజలకు ఆయన గుర్తు చేశారు, కానీ, 'ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన కారు, భద్రత, బంగళా ఉపయోగించుకున్నారు, ఒక బంగళాతో సంతృప్తి చెందక ఆయన నాలుగింటిని కూలగొట్టి, డిజైనర్ పాలరాయి, రిమోట్ కంట్రోల్డ్ కట్టగ÷న్లు. మోషన్ సెన్సర్ లైట్లు, బంగారు కమోడ్, రూ. 50 కోట్లు ఖరీదు చేసే తివాచీ, రూ. 15 కోట్లు విలువ చేసే వాటర్ ప్యూరిఫయర్, రూ. 15 లక్షలు విలువ చేసే రి÷-లకైనింగ్ సోఫాతో 50 వేల చదరపు గజాల్లో 'అద్దాల మేడ' కట్టించుకున్నారు' అని షా ఆరోపించారు. సిసోడియాపై అమిత్ షా విరుచుకుపడుతూ, ఆ ఆప్ నేత విద్యను అలక్షం చేశారని, దానికి బదులు ఢిల్లీలో ప్రతి మూల, మతపరమైన ప్రదేశాల సమీపాన కూడా మద్యం దుకాణాలు తెరిచారని ఆరోపించారు. 2016 చివర్లో పాకిస్తాన్ కేంద్రంగా గల ఉగ్రవాదులపై 'లక్షిత దాడుల' గురించి కూడా అమిత్ షా మాట్లాడారు. 'పాకిస్తాన్ ఉరి, పుల్వామాలలో దాడులకు పురికొల్పింది, భారత ప్రధాని మన్మోహన్ సింగ్ కాదని, నరేంద్ర మోడీ అన్నది వారు మరిచారు. పది రోజుల్లోనే లక్షిత దాడుల నిర్వహణతో ఉగ్రవాదులను అంతం చేశాం' అని ఆయన చెప్పారు. గడచిన పది సంవత్సరాల్లో దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు మోడీ కృషి చేశారని, ఆయన ప్రభుత్వం 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని తుదముట్టిస్తుందని అమిత్ షా చెప్పారు. 'జమ్మూ కాశ్మీర్‌లో 370 అధికరణాన్ని రద్దు చేసినట్లయితే 'రక్తపుటేరులు ప్రవహిస్తాయి' అని కేజ్రీవాల్, రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, మెహబూబా ముఫ్తీ సహా ప్రతిపక్ష నేతలు హెచ్చరించారని కూడా ఆయన తెలిపారు. 'మేము 370 అధికరణాన్ని రద్దు చేశాం. రక్తపుటేరుల సంగతి మరచిపోండి, ఎవ్వరూ ఒక్క గులకరాయినీ విసిరే ధైర్యంచేయలేకపోయారు' అని ఆయన అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం గురించి అమిత్ షా ప్రస్తావిస్తూ, 'మోడీ కేసు (బాబ్రీ మసీదు కూల్చివేత కేసు) గెలిచి, ఐదు సంవత్సరాల్లోనే రామ మందిరం నిర్మించే ముందు 550 సంవత్సరాల పాటు రామ్ లల్లా ఒక గుడారంలో ఉండిపోయారు' అని చెప్పారు.

# బిజెపి అధ్యక్ష పదవిపై తర్జనభర్జన

**ఎవరికి అప్పగించాలన్న దానిపై కుదరని ఏకాభిప్రాయం**

హైదరాబాద్ : తెలంగాణ కమల దళపతి నియామకం ఈ నెల 15 నాటికి పూర్తవుతుందని భాజపా వర్గాలు చెబుతున్నాయి. కిషన్ రెడ్డి స్థానంలో ఎవరికి పగ్గాలు అప్పగించాలన్న మీమాంసలో అధిష్టానం ఉంది. ఇప్పటికే అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ , రామచందర్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. పాత, కొత్త అనే విభేదాలు తలెత్తడంతో అధిష్ఠానం మధ్యేమార్గాన్ని అన్వేషిస్తున్నట్లు సమాచారం. దీంతో అధ్యక్ష పదవి కోసం తెరపైకి కొత్తపేర్లు వచ్చాయి. అనూహ్యంగా మురళీధర్ రావు, డీకే అరుణ పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరిలో ఒకరికి అధ్యక్ష పదవి దక్కితే బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్ర శాసనసభాపక్షనేతగా రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొనసాగుతున్నారు. అధ్యక్ష పదవి రెడ్డి లేదా వెలమకు దక్కితే బీసీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది కాబట్టి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని తెరపైకి తెచ్చింది. బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని భావిస్తోంది. ఈటల లేదా ధర్మపురి అర్వింద్‌లో ఒక్కరికి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ బీసీకి అధ్యక్ష పదవి దక్కితే వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రస్తావన లేనట్లేనని కాషాయ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

# కుంభమేళాలలో జనజాతర

ప్రయాగ్‌రాజ్ : ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తులు జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. జనవరి 29న మౌనీ అమావాస్యను పురస్కరించుకుని కుంభమేళాకు భక్తులు పోటెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.

# రైల్వే కేటాయింపుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

**తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు**
**కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం**
**త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు**
**రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**

న్యూఢిల్లీ : తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా 'పేద ప్రజలు ఎక్కువగా లబ్ది పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్ధేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- ఫిబ్రవరి 10న మిస్ అయ్యే పిల్లలకు ఫిబ్రవరి 17న మాత్రలు వేయాలి
- 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి మాత్రలు వేయించాలి
- నులిపురుగుల నివారణకు మందుల పంపిణీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష జే.అరుణ శ్రీ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నులి పురుగుల నివారణకు చేపట్టే మందుల పంపిణీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ ఫిబ్రవరి 10 -2025 జాతీయ నులిపురుగుల నివారణ దినొత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 706 అంగన్ వాడి కేంద్రాల్లోని పిల్లలకు, 695 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలు, 53 జూనియర్ కళాశాలలో యువకులు మొత్తం 2,27,251 మంది 1-19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి. హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.




వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. 495 మంది ఆశావర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గోంటున్నారని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10 -2025 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17,2025 నాడు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినొత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీ పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనేమియా వంటి వ్యాధి విస్తరణ తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం అమలుపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన వేముల సతీష్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 409లో 11 ఎకరాల 7 గుంటల పట్టా భూమి ఉందని, దీనికి ప్రస్తుతం రైతు బంధు రావడం లేదని, రైతు భరోసా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మండల తహసీల్దార్ కు రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో ఉన్న నక్కలా ఒర్రె అనే చిన్న నదికి ఇరువైపులా కట్టడాలు జరుగు తున్నాయని, అన్నది ఆక్రమణకు గురవుతుందని, ఐకేపి కోసం సర్వే నెంబర్ 66లో భూమి చదును చేస్తే ఒక సింగరేణి ఉద్యోగి తన పేరు మీదకు ఎక్కించుకున్నారని, ప్రభుత్వ భూములు కబ్జాకి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ తహసిల్దార్, ఏడి ల్యాండ్ సర్వేలకు రాస్తూ చర్యలు చేపట్టాలని అధినేత కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం వకీల్ పల్లె గ్రామానికి చెందిన స్వప్న తన భర్త దివ్యాంగుడైనందున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా హౌసింగ్ విభాగానికి రాస్తూ అర్హత మేరకు మంజూరుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వసంత పంచమిని పురస్కరించుకుని సోమవారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురు బాలబాలికలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితులు శ్రీ ప్రవీణ్ సిద్ధాంతి గారి వేద మంత్రోచ్ఛారణల చేత పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం. అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారు. అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారు. సరస్వతి ఆరాధన వల్ల వాక్షుద్ధి కలుగుతుంది.



అమ్మ కరుణతో సద్బుద్ధినీ పొందుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున అక్షర శ్రీకారం చేస్తే పిల్లల జీవితాల్లో సరస్వతీ దేవి ఆశీస్సులు ఉంటాయనే నమ్మకంతో ఈ రోజున మా పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 60 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ మాత ఆశీర్వచనం తీసుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్బంగా ఘనంగా భద్రకాళి ఆలయ వార్షికోత్సవం వేడుక

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** వసంత పంచమి పురస్కరించుకొని ఓసీ-వన్, ఫేస్-టు లోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో కలష పూజ, గణపతి పూజ, నవగ్రహ, అష్టదిక్పాలక ప్రత్యేక పూజలు, చండీ హెూమం, తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ నిర్వహించడం జరిగింది. ఆర్జీ-త్రీ, ఓసి-వన్ గనిలో రక్షణతో కూడిన ఉత్పత్తివృద్ధి, ఉద్యోగుల సంరక్షణ, వారి కుటుంబసభ్యుల బాగోగులకై ప్రతి ఏడు ఆనవాయితీగా వసంత పంచమి రోజున నిర్వహించే ఆలయ వార్షికోత్సవం వేడుకను ఆలయ అర్చకులు డాఎం శ్రీ సముద్రాల విజయసారథి, తిరుమల వాసుదేవచార్యులు, కాసార్ల శ్రీనివాసచారి ల వేద మంత్రాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్జీ-త్రీ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ దంపతులు, ఓసి-వన్ ప్రాజెక్టు అధికారి జింగిటి రాజశేఖర్-సంధ్య దంపతులు, గని మేనేజర్ ఉదయ హరిజన్, రక్షణ అధికారి పేరాల శ్రీనివాసరావు-శ్రీదేవి దంపతులు, పర్యావరణ అధికారి కిషన్, సంక్షేమ అధికారి సాయికృష్ణలతో పాటు, ఆర్జీ-త్రీ ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, కార్మిక యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతిరావు గుని గంటి వెంకటస్వామి గౌడ్, కొలిపాక సారయ్య, బొడిగం మల్లారెడ్డి, జిటుకు శ్రీనివాస్, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.





# బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా కర్రె సంజీవరెడ్డి

## - నియామక పత్రం అందజేసిన జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్నగారి భూమన్న



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు కర్రె సంజీవరెడ్డిని నియమిస్తూ అధిష్టానం సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పార్టీ సంస్థాగత జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్నగారి భూమన్న నియామక ఉత్తర్వులు సంజీవరెడ్డికి ఇచ్చారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయనని, పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పార్టీ పునర్వైభవానికి పాటు పడుతానని స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# పి డి ఎస్ యు కౌన్సిల్ వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అందరికీ నాణ్యతమైన సమాన విద్యను అందించాలని శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడుదామని, భద్రాచలంలో రేపు ఎల్లుండి జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పి డి ఎస్ యు కౌన్సిల్ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ సన్నీ లు మాట్లాడుతూ జార్జి రెడ్డి స్థాపించిన పి డి ఎస్ యు ఆశయదారిలో అమరవీరుల ఆశయాల కోసం సమా సమాజ నిర్మాణం కోసం శాస్త్రీయ విద్యా విధానంపై పోరాడుతామని విద్యార్థుల సమస్యలు ఎక్కడ ఉన్న సమస్యల పరిష్కార దిశగా పోరాడుతామని ప్రభుత్వాల నిర్బంధానలకు తలవంచమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్, మహేష్, శ్రీనివాస్, సిద్ధార్థ్, అరవింద్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి ఫిబ్రవరి 03 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీలో నివసించే అంజయ్య(62) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. జి.రవి, కాలనీ వాసులు తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# దళిత బంధు నిధులు మంజూరు చేయాలి



**చర్ల,(ది క్రైమ్ న్యూస్):** మండలంలో రెండవ విడత ధళిత బంధు నిధులు విడదల చేయాలని కోరుతూ చర్ల మండలంలో ఉన్న 220 మంది లబ్ధిదారుల, దళిత బంధు సాధన కమిటీ మండల అధ్యక్షుడు తడికల బుల్లెబ్బాయి అద్వర్యంలో సోమవారం చర్ల ఎంపిడిఓ కి వినతి పత్రం అందించటం జరిగింది. ఈ సందర్భంగా చర్ల మండల ధళిత బంధు సాధన కమిటీ కార్యదర్శి కుప్పాల నిరంజన్ కుమార్ మాట్లాడుతు ఈ ప్రభుత్వం గత ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే దళితులకు 12లక్షల రూపాయలను దళిత బంధు కింద అందిస్తామని చెప్పి ఏడాది గడుస్తున్నా దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. ప్రజాపాలన అంటే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమేనా అని ఘాటుగా విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలో చర్ల మండలం నుండి ఎంపికైన 220 మంది లబ్ది దారులకు వెంటనే వారి ఖాతాలోకి నిధులు మంజూరు చేయాలని లేనియెడల రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి దళితులందరు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోటమల్ల రవి, పాగా రాంప్రసాద్, చందమల్ల వాణి, శెట్టిఅనిల్, ధర్లకృపావరం, వన్నాల జైహింద్, సుధాకర్, అకారపుపవన్,పాగానరసింహారావు.సాయి,లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి !

ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించు కోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ది పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్‌ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్‌ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజీ్రవాల్‌పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్‌ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజీ్రవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్‌బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజీ్రవాల్‌కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజీ్రవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను కేజీ్రవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజీ్రవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజీ్రవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్యకాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ధి చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.

# మంచినీటి పేరుతో కాలుష్యనీటి సరఫరా

**పాడైన పైపులు..కలుషిత నీటితో జనం అవస్థలు**

**అనేక రాష్ట్రాల్లో కలుషిత నీటినే సేవిస్తున్న ప్రజలు**

**శాశ్వత చర్యలకు పూనుకోని రాష్ట్ర ప్రభుత్వాలు**



న్యూఢిల్లీ : దేశం మొత్తం మీద పైపుల ద్వారా వచ్చే నీళ్లు ఎందుకు తాగడానికి పనికి రావడం లేదు. కాలుష్యం వల్ల అడపాదడపా అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నారు. మంచినీటి కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి. అయినా తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత చర్యలకు కేంద్ర, రాష్ట్రాలు ఉపక్రమించడం లేదు. ఇది అన్ని రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్య. ఎన్‌ఎస్‌ఎస్‌ఒ డేటా ప్రకారం దేశంలో దాదాపు 95 శాతం కుటుంబాలు తాగునీటి సరఫరాకు అనుసంధానంగా ఉంటున్నాయి. పైపుల నీళ్లు, గొట్టపుబావులు, రక్షితబావులు, ప్యాకేజీ నీళ్లు, ఈ విధంగా అందుతున్నాయి. అయితే ఈ విధంగా సరఫరా అవుతున్న నీళ్లన్నీ సురక్షితం అని ఎవరూ నమ్మకంగా చెప్పలేకపోతున్నారు. ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ సైతం సురక్షితంకాదని పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచస్థాయి నీటి నాణ్యత సూచికలో మొత్తం 122 దేశాల్లో భారత్ 120వ స్థానంలో ఉందని నీతిఆయోగ్ 2018 లో వెలువరించిన తన 'కాంపోజిట్ వాటర్ మేనేజిమెంట్ ఇండెక్స్' లో వెల్లడించింది. దాదాపు 70శాతం నీళ్లు కాలుష్యపూరితంగా ప్రకటించింది. ప్రతి రోజూ నదులు, ఇతర నీటి వనరుల్లో 40 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు కలుస్తున్నాయని అంచనా. చాలా స్వల్పస్థాయిలోనే నీటి ప్రక్షాళన జరుగుతోంది. ఆ నీరు కూడా పైపుల ద్వారా ప్రవహించి చివరకు కలుషితమవుతున్నాయి. దీనికి కారణం పాతపైపులు, మురికినీరు పారే సూయెజ్ లైన్ల అనుసరించి ఈ పైపు నీళ్లు పారుతుండడం కలుషితం కావడానికి దారితీస్తున్నాయి. ప్రతిరోజూ కొన్ని గంటల వరకే పైపుల ద్వారా నీరు సరఫరా అవుతుండగా, పైపులు లీకై చాలావరకు నీళ్లుమట్టిలో కలిసిపోతుండటం పరిపాటిగా జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 1.7 బిలియన్ మంది మలమూత్రాలమయమైన నీటినే తాగునీటిగా వినియోగిస్తున్నారని 2022 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. నీటిసరఫరా చెప్పుకోతగినంతగా మెరుగుపడినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సరఫరాలో లోటు కనిపిస్తోంది. హర్ ఘర్ జల్ అన్న నినాదం మేరకు కూడా ఇంటింటికీ మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో అందడం లేదు. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు,పార్టీలు మంచినీటి సమస్యను తమ రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నాయి. మిషన్ భగీరథ ఓ పెద్ద మోసం అని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో బిఆర్‌ఎస్ తీరుపై విమర్శలు గుప్పించింది. బిఆర్‌ఎస్ కూడా మిషన్ భగీరథతో సురక్షిత నీటిని తెలంగాణ వ్యాప్తంగా ఇచ్చామని బుకాయించింది. 2019లో ముంబైలో పైపుల ద్వారా సరఫరా అయ్యే నీళ్లు నూటికి నూరుపాళ్లు సురక్షితమని పాలకవర్గాలు ప్రకటించాయి. కానీ అంతకుముందు వానాకాలం వచ్చేసరికి ముంబై నగరమంతా నీటి సంబంధిత వ్యాధులతో జనం అల్లాడిపోయారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంచినీటి సమస్యను పరిష్కరించడమే తమ ప్రాధాన్యంగా ఓటర్లకు హామీఇచ్చారు. తాగునీటి సరఫరా తలసరి వాటా 9 లక్షల లీటర్ల నుంచి 10 లక్షల లీటర్ల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు. వాడుక నీటిని రీసైకిల్ చేసి మళ్లీ వినియోగించేలా చేస్తామన్నారు. కానీ చెన్నై సబర్బన్ ప్రాంతం పల్లవరంలో తుపాన్ ప్రభావంతో భారీవర్షాలు కురిసి అక్కడి మంచినీటి వ్యవస్థ దెబ్బతింది. పైపుల ద్వారా వచ్చే కలుషిత నీరు తాగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 34 మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే మంచినీటి సమస్యను ఎన్నికల సమయంలో ప్రచార ఆయుధంగా రాజకీయ పార్టీలు, పాలకులు ఎలా ఉపయోగించుకుంటున్నారో స్పష్టమయ్యింది. 2023లో గ్రామీణ కుటుంబాల్లో కేవలం 40శాతం మాత్రమే తమ ప్రధాన నీటి వనరుగా పైపు నీళ్లను వాడుకున్నారు. అదే విధంగా అర్బన్ కుటుంబాలు 70 శాతం పైపు నీళ్లను వినియోగించారు. ఈ క్రమంలో మంచినీటిని ..మంచినీటిగా సరఫరా చేసే వ్యవస్థలను మెరుగుపర్చాలి. పకడ్బందీగా మంచినీటిని సరఫరా చేయాలి. అలా చేయడం ద్వారా ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి.

# చైనా డీప్‌సీక్ దూకుడుకు చెక్ పెట్టే యత్నం

## డీప్ రీసెర్చ్ పేరుతో కొత్త టూల్ ఆవిష్కరణ

వాషింగ్టన్ : కృత్రిమ మేధ రంగంలో పెను సంచలనం సృష్టించిన చైనా 'డీప్‌సీక్'.. దిగ్గజ ఏఐ సంస్థలకు సవాళ్లు విసురుతోంది. ఈనేపథ్యంలోనే అమెరికా టెక్ సంస్థ 'ఓపెన్ ఏఐ ' కీలక ప్రకటన చేసింది. 'డీప్ రీసెర్చ్ ' పేరుతో కొత్త టూల్‌ను ఆవిష్కరించింది. మనిషి చాలా గంటల్లో చేసే పనిని ఈ కొత్త టూల్ పది నిమిషాల్లోనే చేసి పెడుతుందని కంపెనీ వెల్లడించింది. 'ఓపెన్ ఏఐ తదుపరి ఏజెంట్ డీప్ రీసెర్చ్ స్వతంత్రంగా పని చేయగలదు. మీరు ప్రాంప్ట్ ఇస్తే.. చాట్‌జీపీటీనే వందలాది ఆన్‌లైన్ సోర్సులను విశ్లేషించి.. రీసెర్చ్ అనలిస్ట్ స్థాయిలో సమగ్ర నివేదిక రూపొందిస్తుంది' అని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. టోక్యోలో ఉన్నతస్థాయి సమావేశానికి ముందు కంపెనీ ఈ టూల్‌ను ఆవిష్కరించింది.ఓపెన్‌ఏఐ చీఫ్ శామ్ ఆల్ట్‌మన్ ప్రస్తుతం టోక్యోలో ఉన్నారు. జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, టెక్ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ అధినేత మసయోషి సన్‌తో ఆయన చర్చలు జరపనున్నారు. ఓపెన్‌ఏఐ, సాఫ్ట్‌బ్యాంక్, ఒరాకిల్ కలిసి 'స్టార్‌గేట్' పేరుతో సంయుక్త ప్రాజెక్టును ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ కృత్రిమ మేధలో 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనుందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఇదిలాఉండగా.. చైనా కు చెందిన 'డీప్‌సీక్ ' ఇటీవల అమెరికా టెక్ స్టాక్స్‌ను కుదిపేసిన సంగతి తెలిసిందే. హాంగ్జౌకు చెందిన ఈ ఏఐ రీసెర్చ్ సంస్థ.. కొన్ని రోజుల కిందట ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. ఓపెన్‌ఏఐ, క్లాడ్ సోనెట్ వంటి సంస్థలు ఇందు కోసం సబ్‌స్క్రిప్షన్ రూపంలో కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నాయి. ఈనేపథ్యంలో పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడంతో డీప్‌సీక్ పేరు నెట్టింట మార్మోగింది. అంతేకాదు.. టెస్ట్ ఏఐ మోడళ్ల తయారీ కోసం ఓపెన్‌ఏఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు బిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చిస్తున్న వేళ.. డీప్‌సీక్ మాత్రం కేవలం 6 మిలియన్ డాలర్లతో లేటెస్ట్ ఏఐ మోడల్‌ను రూపొందించడం గమనార్హం.

# కుంభమేళా తొక్కిసలాట ఘటనపైచర్చించాలి

**పార్లమెంటులో విపక్షాల ఆందోళన**

**తిరస్కరించిన స్పీకర్, డిప్యూటి చైర్మన్**


న్యూఢిల్లీ : కుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను పార్లమెంట్ చర్చించాలంటూ లో విపక్షాలు లేవనెత్తాయి. సోమవారం ఉభయ సభలు ప్రారంభం అయిన వెంటనే పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను లోక్‌సభ స్పీకర్ తీవ్రంగా ఖండించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ.. నినాదాలు ఆగలేదు. ఈ పరిస్థితుల మధ్యే లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమాధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడించేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ అజెండాపై బిజెనెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నిబంధనలు 267 కింద ఇచ్చిన మొత్తం 9 నోటీసులను రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. 2022 డిసెంబర్ 8, డిసెంబర్ 19న రూల్ నెంబర్ 267 కింద ఇచ్చిన వివరణను సభ్యులు గుర్తు చేసుకోవాలని రాజ్యసభ చైర్మన్ పేర్కొంటూ .. ఈనోటీసులు ఆ ఆదేశాలకు అనుగుణంగా లేనందున తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కుంభమేళా నిర్వహణలో లోపాలు, రాజ్యాంగాన్ని అగౌరవపరచడంపై నోటీసులు వచ్చాయని అన్నారు. కుంభమేళా ఘటనపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

# పెద్దగట్టులో జాతర సందడి

## దురాజ్‌పల్లి ఆలయానికి దేవెరపెట్ట రాక

సూర్యాపేట : రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతులస్వామి (గొల్లగట్టు) దేవరపెట్టెను కేసారం నుండి ఆదివారం రాత్రి దురాజ్‌పల్లి ఆలయానికి తరలించారు. ఆదివారం సాయంత్రం కేసారం గ్రామంలో మెంతబోయిన, మున్న వంశస్థులు, బైకానులు దేవరపె÷–టటెలోని దేవతామూర్తులైన లింగమంతులస్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, చౌడమ్మల బొమ్మలను గుడ్డలతో తుడిచి పలుసు, కుంకుమతో బొట్టు పెట్టి బంతి పూలదండలతో అలంకరించారు. కుల పెద్దలు దూప, దీపారాధన చేసి కొబ్బరికాయలు కొట్టి పరమాన్నం నైవేద్యంగా పెట్టి, మొక్కి దేవరపెటటెను ఓ లింగా?ఓ లింగా అంటూ కదిలించారు. ఆదివారం రాత్రి కేసారం గ్రామం నుండి ప్రారంభమైన దేవరపెటటె తరలింపు అర్ధరాత్రి వరకు దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి ఆలయానికి చేరుకుంది. దేవరపె÷–టటెను శనివారం మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, చీకటాయపాలెం గ్రామం నుండి ఊరేగింపుగా కేసారానికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, డైరెక్టర్లు మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన మల్లయ్య, కుల పెద్దలు మెంతబోయిన పెద్ద నాగయ్య, మెంతబోయిన వెంకన్న, మెంతబోయిన బుచ్చయ్య, మెంతబోయిన సందయ్య, మెంతబోయిన గంగయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిమాన్వితం భీష్మ చరితం



ఆధ్యాత్మికం

మహాభారత యుద్ధం జరిగింది దక్షిణాయనంలో. ఉత్తరాయణంలో మరణించిన వారికి ఉత్తమ గతులు ప్రాప్తిస్తాయని శాస్త్రవచనం. అందువల్ల దక్షిణాయనంలో శరతల్పగతుడైన భీష్ముడు ఇచ్ఛామరణ వరప్రసాదుడు. కాబట్టి, ఉత్తరాయణం ప్రవేశించే వరకు 58 రోజులు వేచి చూసి మాఘ శుక్ల అష్టమి నాడు యోగ విశేషంతో సమాధిలోకి వెళ్లాడు. శ్రీకృష్ణుడి అనుగ్రహంతో దేహ త్యాగం చేసి పరలోక గతుడై తన పూర్వరూపమైన వసువులలో కలిసి పోయాడు. అందుకే దీనికి భీష్మాష్టమి అనే పేరు వచ్చింది. వసిష్ఠ మహర్షి శాపానికి గురైన అష్ట వసువులలో చివరివాడైన ప్రభాసుడు ఈ లోకంలో గంగా శంతనుల కుమారుడిగా భీష్ముడు జన్మించాడు. ఆయన అసలుపేరు దేవవ్రతుడు. తర్వాత కాలంలో కారణాంతరాల వల్ల గంగ వెళ్లిపోతుంది. దీంతో శంతనుడు సత్యవతిని వివాహం చేసుకోవాలనుకుంటాడు. అప్పుడు, సత్యవతి తండ్రి షరతుల మేరకు తాను వివాహం చేసుకోనని, ఆజన్మాంతం బ్రహ్మచారిగానే ఉండిపోతానని దేవవ్రతుడు భీషణ ప్రతిజ్ఞ చేస్తాడు. అలా ఆయన 'భీష్ముడు'గా ప్రసిద్ధిచెందాడు. కుమారుడి త్యాగానికి శంతనుడు సంతోషిస్తాడు. తాను కోరుకున్నప్పుడు మరణం సంభవించగల వరాన్ని అనుగ్రహిస్తాడు. ఈ కారణంగానే భీష్ముడు మాఘ శుక్ల అష్టమి రోజు ప్రాణాలు వదిలిపెట్టాడు. అందువల్ల ఈ తిథిని పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. పద్దెనిమిది పర్వాలు గల మహాభారతంలో శాంతి, అనుశాసనిక పర్వాలు అత్యంత ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. కురుక్షేత్ర సంగ్రామం జరుగుతున్న పదోనాడు తనను ఎలా ఓడించాలో భీష్ముడు స్వయంగా ధర్మరాజుకు తెలుపుతాడు. మర్నాడు అర్జునుడి బాణాలకు గాయపడి అంపశయ్యపై ఉండిపోతాడు. ఉత్తరాయణ ఆగమనానికి నిరీక్షిస్తూ ఉంటాడు. అదే సమయంలో యుద్ధంలో బంధువులను, జ్ఞాతులను కోల్పోయి వైరాగ్యంతో ఉన్న ధర్మరాజు, తనకు రక్తపు కూడు వంటి ఈ రాజ్య పరిపాలన వద్దని, తాను అడవులకు వెళ్లి తపస్సుతో పాపప్రక్షాళన చేసుకుంటానని శ్రీకృష్ణాదులకు వెల్లడిస్తాడు. అందుకు వారంతా ఆయనను నివారించి పట్టాభిషిక్తుణ్ని చేస్తారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- **ఆసుపత్రిలో రోగులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి**
- **పెద్దపల్లి ఆసుపత్రిని, మైనారిటీ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి లోకి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని, రంగంపల్లి లోని మైనారిటీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ఆయుష్మాన్ భారత్ ఓపి రిజిస్ట్రేషన్, నూతనంగా నిర్మించే ఆసుపత్రి భవనాన్ని, కూల్చివేతకు సిద్ధంగా ఉన్న మూడు వార్డులను, డయాలసిస్ జరుగుతున్న మిషనరీలను, స్కానింగ్ ఓపి రూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆప్తల్ ఓపి సర్జరీలు బాగానే జరుగుతున్నాయని ఇవి కాకుండా ఇంకా సర్జరీలు పెరగాలని, కొత్తగా నిర్మించే ఆసుపత్రి బిల్డింగ్ పూర్తి అయ్యే లోపు ప్రస్తుతం ఉన్న వార్డులను తీసివేసే క్రమంలో వాటిని ఎక్కడికి మార్చాలో వాటిపై వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మాట్లాడి సాయంత్రం సమావేశం ఏర్పాటు చేయాలని ,వాటిలో బిల్డింగ్ కు సంబంధించిన వివరాలు మరియు కూల్చి వేతకు సిద్ధంగా ఉన్న వార్డుల సంబంధిత సమాచారం తీసుకు రావాలని కలెక్టర్ తెలిపారు. మాతా శిశు ఆసుపత్రిలోని ఓపి ఛాంబర్ ఆపరేషన్ థియేటర్ ,జనరల్ వార్డు ఆర్తో, ఆప్తల్, తదితర వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం రంగంపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వసతులపై సానుకూలంగా స్పందించారు .







విద్యార్థులతో చిట్-చాట్ చేశారు. గ్రేడ్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. మరియు 40 మంది విద్యార్థులు 9౦ జిపిఎ కంటే ఎక్కువ గ్రేడ్‌లను పొందాలని, అన్ని తరగతుల వసతి గృహాలను తనిఖీ చేశారు . మరియు మెడిసిన్ సోర్స్ ఆఫ్ మెడిసిన్ గురించి అడిగి తెలుసుకున్నారు. స్టోర్ వస్తువులను కూడా తనిఖీ చేసారు. వంటగది సిబ్బందిని విచారించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొమురంభీం పోరాటం దేశానికే స్ఫూర్తి...

- **తెలంగాణ ఉద్యమంలో కొమురంభీం పేరు లేని రోజు లేదు**
- **కొమురం భీం విగ్రహావిష్కరణలో పాల్గొనడం నా అదృష్టం**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** ఆనాడు అనేక జాతులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో జాతులు, మనుషులు వారి హక్కుల కోసం బ్రిటిష్ వాళ్లతో కొమురం భీం చేసిన పోరాటం దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, యువ నాయకుడు జక్కు రాకేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఆదివాసీ హక్కుల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. తమ దేవుడిని ప్రతి రోజు చూడాలనే తపన, ఆలోచనతో గిరిజనులు కన్నాయిగూడెంలో కొమురంభీం ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయమన్నారు. గొప్ప యోధుడిగా కీర్తిఘడించిన కొమురంభీం పేరు లేకుండా తెలంగాణ ఉద్యమం ముందుకు నడువలేదని అన్నారు. కొమురంభీం, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించి కేసీఆర్








తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్ధించారని ఆయన గుర్తు చేశారు. కొమురంభీం ఉద్యమ స్ఫూర్తిని ఏనాడు మరిచిపోలేనిదని, ఆయన స్ఫూర్తి మనకు భవిష్యత్ తరాలకు ముందుచూపుగా నిలుస్తుందని, దశ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. మహనీయుడి విగ్రహా విష్కరణలో పాల్గొనడం తన అదృష్టమని ఆయన అన్నారు

# వస్త్ర పరిశ్రమ భూములపై చర్యలు తీసుకోవాలి

**- వారి స్థలంలోనే కార్మికుల భవనాన్ని నిర్మించాలి - జె ఎమ్ డబ్ల్యు పి డివిజన్ కార్యదర్శి వెంకటేష్**

**చర్ల,(ది క్రైమ్ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేరిట సోమవారం మావోయిస్టులు ఒక లేఖ విడుదల చేశారు. వరంగల్ నగరంలో ఏడు దశాబ్దాల క్రితం నిజాం కాలంలో స్థాపించిన ఆజామ్ జాహి వస్త్ర పరిశ్రమను దళారి నిరంకుశ బూర్జువా వర్గాల దోపిడి ప్రయోజనాల కోసం నూతన ఆర్థిక విధానాలు చేపట్టి ప్రభుత్వాలు వస్త్ర పరిశ్రమను ఒక పథకం ప్రకారం నిర్లక్ష్యం చేస్తూ దివా దివాలా తీసేలా చేసాయని అన్నారు. 451 మంది కార్మికులకు బలవంతపు వీఆర్ఎస్ ఇచ్చి 2002లో మిల్లును మూసివేసారన్నారు. ఫలితంగా కార్మికులు నాటి నుండి నేటి వరకు పరిశ్రమను తిరిగి స్థాపించాలని పోరాడుతూ ఉన్న కార్మికుల పోరాటాన్ని పెడచెవిన పెట్టి పరిశ్రమ భూములను కార్పొరేట్ సంస్థలకు అమ్మేసిందని అన్నారు. పరిశ్రమకు సంబంధించిన 226 ఎకరాల భూమి కార్మికులకే చెందాలని కార్మికులంతా పోరాడుతూనే ఉన్నారని అన్నారు. కార్పొరేషన్ సంస్థలకు అమ్మగా మిగిలిన భూములను



భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
జయశంకర్-మహబూబాబాద్-వరంగల్(2)-పెద్దపల్లి (JMWP)
డివిజన్ కమిటీ

పత్రికా ప్రకటన తేది: 4-2-2025

ఆజామ్ జాహి మిల్లు

దోపిడీదారులు రాజకీయ నాయకులు, కొద్దిమంది కార్మిక నాయకుల మద్దతుతో ఓం నమశ్శివాయ, గొట్టిముక్కల నరేందర్ లాంటి కబ్జాదారులు సంబంధిత భూములు కబ్జా చేశారని అన్నారు. ఈ కబ్జాదారులు కార్మికుల భవన సముదాయానికి సంబంధించిన భూమిని కూడా కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేశారని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆజామ్ జాహీ భూముల కబ్జాదారులను శిక్షించకుండా వారి దోపిడీ ప్రయోజనాలకు కొమ్ము కాస్తూ మిల్లు భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకానికి ప్రయత్నిస్తూ కార్మికులకు మొండి చేయి చూపి దోపిడీ వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఫలితంగా 226 ఎకరాల భూమి దురాక్రమనకు గురైందని అన్నారు. ఆజాం జాహి మిల్లుకు సంబంధించిన భూములు పై పూర్తి హక్కు కార్మికులకు వారి కుటుంబాలకు మాత్రమే వర్తిస్తుందని ఆ భూమిపై హక్కులను సాధించుకునే వరకు ప్రజలు పత్రికా మిత్రులు మేధావులు ప్రజాస్వామ్య వాదులు కార్మికుల వైపు నిలబడి వారి పోరాటాలకు మద్దతు తెలపాలని కోరారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**- చదువుల తల్లి ఆలయంలో అక్షరాభ్యాసం**

**- గోదావరి నది తీరంలోని శ్రీ బాల సరస్వతి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** చదువుల తల్లిగా పిలువబడే శ్రీ సరస్వతి దేవి ఆవిర్భావ దినోత్సవం పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం మంథని గోదావరి నది తీరంలో గల శ్రీ బాల సరస్వతి ఆలయంలోని అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ రోజున అమ్మవారికి మామిడి పువ్వులు సమర్పించుకుంటే అమ్మవారి కృపా కటాక్షాలు సిద్ధిస్తాయని శాస్త్రాలలో చెప్పబడింది. చదువుల తల్లి పుట్టిన రోజు సందర్భంగా వందలాదిమంది భక్తులు తమ పిల్లలకు ఆలయంలో అక్షరాభ్యాసం తొలి పలుకులు రాయించారు. శ్రీ సరస్వతి దేవి అంటే అందరికీ ఇష్ట దైవం. ఈరోజు నా వసంత ఋతువు ప్రారంభమవుతుంది. అలాగే ఈ తొమ్మిది రోజులు వసంత నవరాత్రులు జరుపుకుంటారు. ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ సరస్వతీ మాతను పూజిస్తే జీవితంలోని అన్ని కష్టాలు తొలగిపోతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. సరస్వతి దేవి మనం చేసే మంచి పనులకు సంతృప్తి చెంది విద్యనిస్తుంది. సంవత్సర కాలంలో మూడు అత్యంత విశిష్టమైన తిథులకు అత్యంత ప్రాధాన్యత నెలకొంది. వాటిలో వసంత పంచమి, అక్షయ తృతీయ, ధన త్రయోదశి ఎంతో ప్రాధాన్యత కలిగినది. వసంత పంచమి రోజున రాజ శ్యామల యాగం చేస్తే అంతా మంచి జరుగుతుందని శాస్త్రాల్లో చెప్పబడింది. సమస్త సృష్టిలో జ్ఞానాన్ని ప్రసాదించే శ్రీ సరస్వతి అమ్మవారిని మాతంగి మాతగా కూడా పిలుస్తారు. మాతంగ మహాముని పుత్రిక అయిన సరస్వతి మాత కృపాకటాక్షం సిద్ధించాలంటే శ్రీ సరస్వతీ మాత ఆలయంలో అమ్మవారికి మామిడి పూత సమర్పిస్తే ఆమె ఎంతో సంతృప్తి చెందుతుందని పురాణాల్లో చెప్పబడింది.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతాన్ లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినం పురస్కరించుకుని వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## వసంత పంచమి శ్రీ సరస్వతి దేవి వేడుకలు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** మంథనిలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వసంత పంచమి శ్రీ సరస్వతి దేవి పుట్టినరోజు ను పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వారు చిన్నారులకు నోటు పుస్తకాలు పెన్నులు, దాతలు ప్రసాద వితరణ పలకలు, ప్లేట్, పెన్సిల్స్ పంపిణీ చేసినారు. దాతలకు ధన్యవాదములు సనాతన ధర్మం హిందూ సంస్కృతి సాంప్రదాయలను శ్రీ సరస్వతి శిశు మందిరాలు సంరక్షిస్తున్నాయని అందులో భాగమే ఈ కార్యక్రమం అని శిశు మందిర్ అధ్యక్షులు బెజ్జాల హరికిరణ్, కార్యదర్శి సురేందర్లు, హెచ్ఎం సంధ్యలు తెలియజేసినారు. అధిక సంఖ్యలో పుర ప్రముఖులు చిన్నారుల యొక్క తల్లిదండ్రులు బంధుమిత్రులు హాజరై శ్రీ సరస్వతి మాత కు పూజలు నిర్వహించారు.

# విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి

## • పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్ష అభ్యర్థి ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి ఫిబ్రవరి 03 (ది క్రైమ్ న్యూస్):** ఎన్నికలు ఏవైనా ఓటు హక్కు ఎంతో విలువైనదని అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్ష అభ్యర్థి ఆవు దూడ గుర్తు పై పోటీ చేస్తున్న ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. ఈ నెల 7వ తేదీ శుక్రవారం రోడ్ నెంబర్ 9 లోని శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం వద్ద జరిగే బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఇంటి యజమానులు అందరూ తమ విలువైన ఓటు హక్కును వినియో గించుకోవాలని కోరారు. ఇప్పటికే ఇంటి యజమాను లందరికీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎన్నికల కార్డు జారీ చేయడం జరిగిందన్నారు. కార్డు రాని యజమానులు స్టీరింగ్ కమిటీ సభ్యులను సంప్రదించి పొందాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే ఇంటి యజమాని ఆ కార్డుతో పాటుగా ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఏదైనా గుర్తింపు పొందిన కార్డును తీసుకొని పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటును వినియోగించు కోవాలన్నారు. ఆవు దూడ గుర్తు పై తమ అమూల్యమైన ఓటును వేయాలి చంద్రారెడ్డి పిలుపు బస్తీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ, ప్రజల మధ్యనే ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్న తనను మరోమారు అధ్యక్షుడిగా పోటీలో ఉన్న తన గుర్తు ఆవు దూడ పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన ఇంటి యజమాను లందరినీ ప్రత్యక్షంగా కలుసుకొని తనకు ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బస్తి ఇంటి యజమానులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు, బస్తి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో ఇది పూర్తిగా తెలంగాణ ప్రజా వ్యతిరేక బడ్జెట్

- తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా తీరని అన్యాయం
- మంథని లో సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం
- ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ - సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** మంథని పట్టణంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి కార్మికులకు అట్టడుగు వర్గ దళిత జాతులకు విద్యార్థి లోకానికి తీరని నష్టం జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం, ప్రజా సంఘాలైన వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కెవిపిఎస్ హమాలీ కార్మిక సంఘ, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. దేశం లోని ప్రజలు 67%ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని దేశంలోని రైతాంగం మొత్తం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలు చేసినా కూడా మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని వ్యవసాయ రంగానికి పూర్తిగా మొండి చెయ్యి చూపించి వ్యవసాయ సబ్సిడీలను పూర్తిగా ఎత్తి వేసే దిశగా అదేవిధంగా ఆహార భద్రత కు సంబంధించి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని ఎరువుల సబ్సిడీని కూడా బడ్జెట్లో తగ్గించారని సంవత్సరానికి 12 లక్షల రూపాయలకి ఇన్కమ్ టాక్స్ ఎత్తివేయడం వల్ల సామాన్య పేద వర్గాలకు ఒరిగేదేమీ లేదని కేవలం ఉన్నత వర్గాలకే ఈ బడ్జెట్ కేటాయించిందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా రాష్ట్ర కార్మిక, రైతుల కు తీరని అన్యాయం చేశారని అదేవిధంగా విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలకు దళితుల అభ్యున్నతి కొరకు ఈ బడ్జెట్ లో అతి తక్కువ కేటాయించడం ఆ వర్గాలకు అన్యాయం చేసినట్టేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్, కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, దళిత నాయకులు బూడిద తిరుపతి సిఐటియు నాయకులు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డబ్బులు వేల గొంతుల వాల్ పోస్టర్ విడుదల



**జమ్మికుంట జనవరి 3 (ది క్రైమ్ న్యూస్):** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ తలపెడుతున్న లక్ష డప్పులు వేల గొంతుల మహా కళా ప్రదర్శన కు శ్రీకారం చుట్టారు. వాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం సోమవారం కరీంనగర్ ప్రెస్ భవన్లో డప్పు కళామండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతుల మహా కళా ప్రదర్శన వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కళామండలి అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం వల్లనే సుప్రీంకోర్టు ఏడుగురి జడ్జిలతో కూడిన ధర్మాసనం వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అనీ తీర్పు ఇవ్వడం ద్వారా 58 మాదిగ ఉప కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరి వాటా వాటికి దక్కుతుందని తద్వారా వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. దాన్ని అడ్డుకోవడానికి కొంత మంది సంపన్నమాలలు కుట్రలు పన్నుతున్న ఎస్సీ వర్గీకరణ ను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వాళ్ల కుట్రలను తిప్పి కొట్టడానికి ఫిబ్రవరి 7న హైదారాబాద్ లో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనకు కరీంనగర్ జిల్లా నుండి వేల సంఖ్యలో తరలివెళ్లి అట్టి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇవ్వడంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని నిండు అసెంబ్లీ సాక్షిగా తెలిపి ఇప్పుడు జాప్యం చేయడం బాదకరమని అన్నారు. ఫిబ్రవరి 7 లోపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని ప్రకటించి లక్ష డప్పులు వేల గొంతుల లగ్గం డప్పు లు కొడుతూ విజయోత్సవమ్ లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళా మండలి జిల్లా నాయకులు అంబాల శ్రీరామ్, గసిగంటి కుమార్, జీడి మోహన్, అంబాల మధునయ్య, మల్లేష్, గడికంటి కుమార్ (సింగర్) మహిళా కళా మండలి జిల్లా అధ్యక్షురాలు నక్క జ్యోతి, ఉపాధ్యక్షులు డప్పు రాధ, శైలజ, భాగ్య లక్ష్మి, ప్రధాన కార్యదర్శి భవానీ, ముఖ్య సలహా దారులు సోదిమెళ్ళ వాణి, రజిత, ఎమ్ ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి దండు అంజయ్యమాదిగ , జిల్లా నాయకురాలు దండు వరలక్ష్మి మాదిగ, స్వరూప, నక్క లక్ష్మణ్ మాదిగ, కొమ్ముల రాజమల్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ.1లో కాళీమాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం ఓసీపీ.1 ప్రాజెక్టు లోని భద్రకాళీ అమ్మవారి ఆలయంలో సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉదయం ప్రాజెక్టు లోని ఫెస్.2 క్వారీలోని ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జీఎం ఎన్. సుధాకర్ దంపతులు, ప్రాజెక్టు అధికారి జె. రాజశేఖర్ దంపతులు అతిథులుగా హాజరు కాగా, స్థానిక అర్చకులు కలష పూజ, గణపతి పూజ, నవగ్రహ, అష్టదిక్పాలక ప్రత్యేక పూజలు, చండీ హెూమం నిర్వహించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం కమిటీ సభ్యులు అన్నదానం చేపట్టింది. ఇంకా ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ ఉదయ్ హరిజన్, రక్షణ అధికారి పి. శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు సముద్రాల విజయసారథి, తిరుమల వాసుదేవచార్యులు, కాసార్ల శ్రీనివాసచారి, పర్యావరణ అధికారి కిషన్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, పాటు, ఐఎన్టియూసి నాయకులు కోట రవీందర్ రెడ్డి, గడ్డం తిరుపతి యాదవ్, గునిగంటి వెంకటస్వామి గౌడ్, కొలిపాక సారయ్య, బొడిగం మల్లారెడ్డి, జిటుకు శ్రీనివాస్, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# వేల గొంతులు, లక్ష డప్పుల పోస్టర్ విడుదల

- ఈ నెల 7న హైదరాబాద్‌లో జరిగే మహాసభకు భారీగా తరలి రండి - మంతెన చిరంజీవి మాదిగ



**కాటారం, ఫిబ్రవరి - 3:(ది క్రైమ్ న్యూస్):** వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7 నా తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లక్ష డప్పులు మహా ప్రదర్శన పోస్టర్ ను విడుదల చేశారు. ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటానికి హైదరాబాదులో ఈనెల 7వ తేదీన ఏర్పాటుచేసిన సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున మాదిగలు, ఉప కులాలు, డప్పు కళాకారులుతరలిరావాలనికోరారు.ప్రతిఇంటినుంచిఒకడప్పు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల మహేష్, ఉపాధ్యక్షులు చిపెల్లి చిన్ని, గద్దల రమేష్, నీలాల రాజు, నీలాల సమ్మయ్య, సతీష్, రాఖి పాల్గొన్నారు.

# అంబేద్కర్, కాంగ్రెస్ నాయకుల చిత్రపటానికి పాలభిషేకం ...



**జమ్మికుంట ఫిబ్రవరి 3 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో దళిత బంధు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. హుజరాబాద్ నియోజకవర్గ పరిధిలోని దళిత రెండో విడత వారి కోసం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యమంత్రి కి విన్నవించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి దళిత బంధు రెండో విడత నిధుల మంజూరికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పింగిలి రమేష్ అడ్వకేట్, రాకేష్, పొన్నం చంద్రమౌళి, గిరవేన శ్రీనివాస్ యాదవ్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, దళిత నాయకులు బూజునూర్ చంద్ , ఏక్ లింగయ్య, కుమార్, మచ్చ రామచంద్రం, పుల్లూరి కుమార్, రామస్వామి, పుల్లూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాలికల పాఠశాల విద్యార్థులుకు విహారయాత్ర





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఉప్పల్ బాలిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు విహారయాత్ర కోసం 50000 రూపాయలు విద్యార్థుల ఖర్చుల నిమిత్తం ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గం రవి వారి ఉదారత స్వభావం చూపించారు ఇట్టి కార్యక్రమానికి ఈరోజు ఉదయం 5 గంటల 30 నిమిషాలకు జెండా ఊపి ఉప్పల్ బాలికల విద్యార్థిని, విద్యార్థులకు విహారయాత్రకు సాగనప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులను తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కార్పొరేటర్లకు అనుకూలం, కష్టజీవులకు వ్యతిరేకం

## - తెలంగాణపై తీరని వివక్ష చూపెట్టారు - యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్



**జమ్మికుంట ఫిబ్రవరి 3 (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర బడ్జట్‌లో తెలంగాణ పై వివక్షకు నిరసనగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి దక్కించారని బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి కూడా తెలంగాణకు రూపాయి కూడా తేకపోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. ఆర్ఎస్ఎస్ డైరెక్షన్ లో రూపొందిన కేంద్ర బడ్జెట్ ప్రధాని మోడీ సమక్షంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చదివి వినిపించారని ఇదీ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. నిర్మలా సీతారామన్ తెలుగు కవి అయినా గురజాడ అప్పారావు గారి కవిత్వం దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని బడ్జెట్ మొదలు పెట్టి ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుతో ముగించారని ద బుడిగె శ్రీకాంత్ ధ్వజమెత్తారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశం అంటే మనుషులోయ్ అని గొప్ప కవిత్వాన్ని మాటల్లో చెప్పి బీజేపీ ప్రభుత్వం చేతల్లో మాత్రం దేశమంటే ఎన్నికలున్న రాష్ట్రాలు, దేశమంటే బీజేపీ పాలిత రాష్ట్రాలు అన్న చందంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఇది పూర్తిగా తెలంగాణ వ్యతిరేక బడ్జెట్ అని బుడిగె శ్రీకాంత్ తెలిపారు. కేంద్రం బడ్జెట్ పేదరికాన్ని కాదు.. పేదల్ని నిర్మూలించే బడ్జెట్ ఇది ముమ్మాటికీ అర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది. నాగపూర్‌లో ఉన్నటువంటి ఆర్.ఎస్.ఎస్ డైరెక్షన్ చేస్తే నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో చదివి వినిపించారని అన్నారు. తెలంగాణపై అత్యంత నిర్లక్ష్యంగా ఉన్న కేంద్ర బడ్జెట్ పై ఇక్కడి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి గారు, బండి సంజయ్ గారు తెలంగాణ రాష్ట్రమే మీ అభివృద్ధి అజెండా అయితే ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని బడ్జెట్ పై ప్రధానిని కేంద్ర ఆర్థిక మంత్రిని పునరాలోచింప చేయాలని తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను వెంటనే కేటాయించాలని యువజన కాంగ్రెస్ గా డిమాండ్ చేస్తున్నాం అని బుడిగె శ్రీకాంత్ హెచ్చరించారు. కరీంనగర్ ప్రజలు ఎంపీగా గెలిపించి, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ గారికి అవకాశం కల్పిస్తే కనీసం కరీంనగర్ జిల్లాకు ఒక్క రూపాయి, ఒక్క నూతన ప్రాజెక్ట్ తేలేని అసమర్థుడు ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించడం కరీంనగర్ ప్రజల దురదృష్టం అని శ్రీకాంత్ అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి కరీంనగర్ కు ఎయిమ్స్ తరహా వైద్య కళాశాల మరియు హాస్పిటల్ ఏర్పాటు చేయాలి, కరీంనగర్ జిల్లాలో నవోదయా విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి, కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి, కరీంనగర్



రైల్వే ప్రాజెక్టును వేగవంతం చేయాలి, ఎక్స్ ప్రెస్ హైవేలు అభివృద్ధి చేయాలి., నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలి తదితర అంశాలపై దృష్టి సారించి నిధులు కేటాయించేలా తెలంగాణ కేంద్ర మంత్రులు బాధ్యత వహించాలి. బడ్జెట్ పై కేంద్రం తెలంగాణ రాష్ట్రం పట్ల పునరాలోచించకపోతే యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటాలు తీవ్రతరం చేస్తామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేభూషి అజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్, శ్రీకర్, ఆకాష్, అరుణ్, సందీప్, రణదీర్, సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి రథసప్తమిని పురస్కరించుకొని సప్త వాహన సేవ, రథోత్సవము

## - స్వర్ణగిరి క్షేత్ర దర్శనం- మహా పాప వినాశనం

**భువనగిరి, సోమవారము 03 (ది క్రైమ్ న్యూస్) :** శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి రథసప్తమిని పురస్కరించుకొని సప్త వాహన సేవ, రథోత్సవము. శ్లో:- సప్త మహాసప్త సప్తద్వీప వసుంధరసప్తార్య వర్ణమాదాయ సప్తమీ రథసప్తమీ! శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజజీయరు స్వామి వారి మంగళాశాసనములతో మాఘ శుక్ల సప్తమీ. మంగళవారం ప్రియ భగవత్ బంధువుల్లారా! తం సూర్యం ప్రణమామ్యహమ్ అంటూ రెండు చేతులతో నమస్సరిస్తే చాలు ప్రీతిగా అందరికి ఆరోగ్యాన్ని ఆయుష్షను ప్రసాదిస్తున్న ప్రత్యక్ష భగవానుడు శ్రీ సూర్యభగవానుడు, జగచ్చక్షుడు, లోకబాంధవుడు, ఆదిత్యుడు, పద్మబాంధవుడు, మార్తాండుడు, భాస్కరుడు, భానుడు ఇలా ఎన్నో ఎన్నెన్నో పేర్లతో మనకు దర్శనమిస్తున్న స్వామి, శ్రీ సూర్య భగవానుడు. అలాంటి ఆ సూర్య భగవానుడు ఎవరోకాదు నేనే అంటు శ్రీకృష్ణ భగవానుడు ఆదిత్యానాం అహం విష్ణు: అని ప్రకాశిస్తున్న సూర్యుణ్ణి నేనే అని అంటూ స్పష్టం చేశారు. అలాంటి సూర్య భగవానుడు కశ్యప్రజా పతికి పుత్రునిగా అవతరించిన రోజు మాఘ శుక్ల సప్తమి ఆరోజే రథసప్తమి అనే పేర్లతో సూర్య భగవానుడిని ఆరాధించడం, సప్తాశ్వాల రథం పై ముందుకు సాగుతు ఆ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని ఆ రోజున సప్త వాహన సేవలతో తిరుమాఢ వీధులలో ఊరేగింపు గావిస్తు "రథస్యకేశవందృష్ట్వా అన్నట్లు రథం మీద స్వామిని దర్శనము చేసుకొని ఆ స్వర్ణగిరి శ్రీనివాసుడి యొక్క పరిపూర్ణ కృపాకటాక్షాలకు పాత్రులు అవుదాం. కార్యక్రమ వివరములు: ఉ:- 06:30 గం॥లకు సూర్య ప్రభ వాహన సేవ, ఉ:- 09:00 గం॥లకు పెద్దశేష వాహన సేవ, మ:- 12:00 గం?లకు హనుమంత వాహన సేవ, మ:- 02:00 గం॥లకు చక్రస్నాన



మహోత్సవం, మ:- 03:00 గం?లకు గజ వాహన సేవ, సా:- 05:00 గం?లకు సింహ వాహన సేవ, సా:- 07:00 గం?లకు గరుడ వాహన సేవ, రా:- 08:00 గం॥లకు శ్రీవారి రథత్సవ సేవ, క:- భక్తులందరూ వాహన సేవలలో పాల్గొనాలంటే రు: 2501/- టిక్కెట్టును, పొంది స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం మానేపల్లి హిల్స్, భువనగిరి, తెలంగాణ - 508116 : 91 9099 9099 17, స్వర్ణగిరి క్షేత్ర దర్శనం- రండి - తరలిరండి. పేరు పేరునా ఇదే మా ఆహ్వానం.

# క్యాన్సర్‌తో మరణించిన ఎస్.ఐ కుటుంబానికి నాలుగు లక్షల ఆర్థిక సహాయం

**జగిత్యాల(ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ):** 2012 పోలీస్ ఎస్.ఐ బ్యాచ్ కి చెందిన రాజమౌళి 2018 సంవత్సరంలో క్యాన్సర్ తో మరణించినందున అతడి కుటుంబాన్ని ఆదుకోవడం కొరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విధులు నిర్వహిస్తున్న 2012 పోలీస్ ఎస్.ఐ బ్యాచ్ మేట్స్ కలిసి ?4 లక్షల రూపాయలు సమకూర్చారు. ఆ డబ్బును సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా రాజమౌళి సతీమణి , కూతురుకి 4 లక్షల రూపాయల చెక్ ను అందజేశారు. 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని ఎస్పి అశోక్ కుమార్ అభినందించారు. కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడలొ జిల్లా కి చెందిన క్రీడాకారులు 3-రజత మరియు 2-కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ శ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో



సోమవారం మర్యాదపూర్వకంగా కలువగా జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ఏ ఆర్ కానిస్టేబుళ్లు రాజు , మల్లేశం,నరేందర్ సాయి మాధవన్‌లను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు ఎస్పి బీమ్ రావు, ఆర్ ఐ లు కిరణ్ కుమార్ ,రామకృష్ణ ,ఇన్స్పెక్టర్లు లు శ్రీనివాస్,వేణుగోపాల్, కృష్ణ రెడ్డి ,రవి ,వేణు ,రహీమ్ పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో వసంత పంచమి సందర్భంగా ఆలయంలో కొలువైన సరస్వతి దేవి అమ్మవారికి అష్టోత్తర శతనామ పూజ పుష్పాలంకరణ మహా నివేదన మంత్రపుష్ప సహిత ఆత్మ ప్రదక్షణ పూజా కార్యక్రమాలు మరియు సామూహికంగా అక్షరాభ్యాస పూజ కార్యక్రమాలు ఘనంగా ఆలయ అర్చకులు రామగిరి విక్రమ్ శర్మ రాగి భాస్కరాచార్యులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శాశ్వత నిధి నిర్వహణ కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి పూర్ణాచారి కోశాధికారి అలుగోజు చంద్రశేఖర ఆచారి ఉపాధ్యక్షులు బోగోజు సదానంద చారి పబోజు వెంకటాచారి సహాయ కార్యదర్శి అబ్బనపురి పూర్ణాచారి రాగి శ్రీనివాస్ ఆచారి గజ్జల వెంకటేశ్వర్లు మరియు భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు...






**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి3(ది క్రైమ్ న్యూస్):** వసంత పంచమివర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో సర్వతిపూజా కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి ప్రతి ఒక్కరికి విద్యను ఒక శక్తిగా ఇవ్వాలని కోరుకుంటూ పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడుతూ విద్య అనే శక్తి మనకున్నట్లయితే దాని ద్వారా మనం ఈ దేశాన్నికూడా అభివృద్ధి పథంలోకి తీసుకురావచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు విద్యని నేర్చుకొని ఉన్నతమైన వ్యక్తులుగా ఎదగాలని వారు కోరారు. ఈ సంద్భంగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులంతా పూజా కార్యక్రమంలో పాల్గొని సరస్వతీ మాత ఆశిష్షులను పొందారు.

# ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు భూమి

**- ఎమ్మెల్యే విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాటలు నీ... మూటలేనా...**

**- ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారలేదు.?**



**ధర్మారం, ఫిబ్రవరి 3 (ది క్రైమ్ న్యూస్):** ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు మాటలు నీ.. మూటలు అవ్వకుండా చూడాలని ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరుతున్న గ్రామస్తులు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూములను కాపాడి గ్రామంలో భూమి లేని నిరుపేద రైతులకు పంపిణీ చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గ్రామస్తులు వినతి పత్రాలు అందించి విన్నవించుకున్న విషయం తెలిసిందే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ భూముల పై కన్నేసిన కబ్జాదారులు ఉన్నదంతా ఉద్చేస్తున్నారు అని, గ్రామస్తులు తెలుపుతున్నారు. సర్వేలు చేస్తూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారలేదని అంటున్నారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే గా గెలిశాడు మా బతుకులు మారుతాయి అనుకుంటే అన్న ఇచ్చిన మాటలు నీ... మూటలుగా మిగులుతాయ అని గ్రామస్తులు తమ ఆవేదన తెలుపుతున్నారు. భూ పంపిణీ మాట దేవుడు ఎరుగు ప్రభుత్వ భూమి అంతా ఊడ్చెస్తున్నారు అని తెలుపుతున్న గ్రామస్తులు..

# లక్ష డప్పులు వేల గొంతులు లాంగ్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ



**ఓదెల ఫిబ్రవరి 4 (ది క్రైమ్ న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతులతో మాదిగల మహోత్తర సంస్కృతిక ప్రదర్శన పోస్టర్లను ఓదెల మండలం గూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు వేల గొంతికలు లాంగ్ మార్చ్ భారీ బహిరంగ సభకు గూడెం గ్రామం నుంచి మాదిగ సోదరులు మాదిగ ఉపకుల సోదరులు ప్రతి ఇంటి నుంచి డబ్బుతో పెద్ద ఎత్తున హైదరాబాద్ బహిరంగ సభకు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రేగుల సంపత్ ఉపాధ్యక్షులు తిప్పారపు ప్రభాకర్ రమేష్ రామచంద్రం సమ్మయ్య రాజయ్య కళ్యాణ్ రాజ్ మహేష్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు




**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ, మహిళ కమిటీల ఆధ్వర్యంలో భారీ కేక్ లను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు తల్వార్ ను బహుకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై అభిమానంతో తొర్రూరులో నా జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినంద నీయమన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్,జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షరాలు పింగిలి ఉష, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి, విశ్వనాథ్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మాజీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి రెడ్డి,యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, యూత్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు గుండాల నర్సయ్య,హనుమాండ్ల నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, ధరావత్ సోమన్న, గంజి ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నాగిరెడ్డి, సోమిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి, శీలం హరిత, మాలోత్ సునీత,వెలుగు మహేశ్వరి, అనిత, ఉపేంద్ర, అభిరామ్, గిరిధర్, పరశురాములు, శ్రీనివాస్, దేవుడు, తాటికాయల రాణి, రమేష్, అశోక్, వెంకన్న, మేఘ్య, మహేష్ తైతాలు పాల్గొన్నారు.




# సమాజ సేవకు మహా సంకల్పం అవసరం

## - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** సమాజ సేవకు మహాసంకల్పం అవసరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలోని 2వ వార్డులో మాజీ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేతులమీదుగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2వ వార్డులోని పేదలకు ఎమ్మెల్యే చేతులమీదుగా దుప్పట్లను పంపిణీ చేసి మొక్కను నాటారు. సుమారు 200 మందికి పైగా శ్రావణ్ కుమార్ బిర్యానీ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ యువ నాయకులు శ్రావణ్ కుమార్ సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు. జన్మదిన వేడుకల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మెరుగు మల్లేశం గౌడ్, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న, బిక్షం గౌడ్, గంజి ప్రసాద్ రెడ్డి, దొంగరి శంకర్, శ్రీనివాస చారి, పెద్ది ప్రవీణ్ గౌడ్, మహేందర్, నాగిరెడ్డి, వెన్నెం సోమిరెడ్డి, రాయపల్లి రాజు, మార్క అరుణ్, గిరిధర్, రాంబాబు, భూతం భరత్, చంటి, తదితరులు, పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచే విధంగా హైదరాబాద్‌లో లక్ష డప్పులు - వేయి గొంతులు



**తిమ్మాపూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్పిఎస్ ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఈనెల7న హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు - వేయి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శన గోడప్రతులు, కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు.ఎంఆర్పిఎస్ నాయకులందరూ డప్పుల దరువుతో ఊరంతా ర్యాలీ నిర్వహించగా బీసీ సంఘాల నాయకులు, ప్రముఖులు సంఘీభావం తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ....59 ఉపకులాల ప్రజలందరికి దక్కే విధంగా ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ఆగస్టు నెలలో సమర్థిస్తూ తీర్పునిచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీం కోర్టు తీర్పును అమలు చేసి షెడ్యూల్డ్ కులాల ప్రజలందరికి న్యాయం చేయాలని కోరుతూ ప్రపంచ చరిత్రలో నిలిచే విధంగా హైదరాబాద్లో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదిగ కుల సంఘ గౌరవ అధ్యక్షులు పారునంది జలపతి, అధ్యక్షులు పార్నంది మల్లేష్, ఉపాధ్యక్షులు పర్నంది పోచమల్లు, సంయుక్త కార్యదర్శి పార్నంది కిషోర్, కార్యవర్గ సభ్యులు పార్నంది దుర్గయ్య, రాజయ్య, బోయినీ శ్రీకాంత్, సంపత్, పార్నంది చంద్రయ్య, శంకర్, డప్పు నరసయ్య, పార్నంది చంద్రయ్య, ఎల్లయ్య, కుమార్, అక్షయ్, జులా వెంకటి, మల్లయ్య, చిట్టల నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో స్వచ్ఛంద సంస్థల పాత్ర అమోఘం

- దిక్సూచి స్వచ్ఛంద సంస్థ క్యాలెండర్ ఆవిష్కరించిన
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..




**( ది క్రైమ్ న్యూస్ ) స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 3:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల పాత్ర మరువలేనివని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన కల్వకుంట్ల కవిత జిల్లా కేంద్రంలో దిక్సూచి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు... మలిదశ తెలంగాణ ఉద్యమంలో స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాలు రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమ నేత కెసిఆర్ పిలుపుమేరకు అనేక కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించారని అన్నారు..దిక్సూచి స్వచ్ఛంద సంస్థ సేవలు పేద ప్రజలకు మేలు చేకూరే విధంగా ఉన్నాయని అన్నారు. అనేక కార్యక్రమాలు ప్రభుత్వాలతో సంబంధం లేకుండా పేద ప్రజలకు సేవ చేసే విధంగా ఉన్నాయని అన్నారు. రానున్న రోజుల్లో దిక్సూచి స్వచ్ఛంద సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు.. కరోనా కష్టకాలంలో కూడా స్వచ్ఛంద సంస్థలు ప్రాణాలకు తెగించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా బిజిగిరి నవీన్ పోరాటం మరవలేనిదని కుల సంఘాలను స్వచ్ఛంద సంస్థలను ఏకం చేసి అనేక పోరాటాలను నిర్వహించారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్, తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ పసుల చరణ్, నేషనల్ బహుజన ఫ్రంట్ కన్వీనర్ రణధీర్ సింగ్ రాణా, సతీష్ గౌడ్,శ్రీ రాం తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు - మనబడి విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర




**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలోని మన ఊరు - మనబడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4,5 తరగతులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విహారయాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వరంగల్ లోని చారిత్రక కట్టడాలైన 1000 స్తంభాల గుడి, కాకతీయ కళాతోరణం, భద్రకాళి టెంపుల్ ప్రదేశాలను సందర్శించారు. పుస్తకాల్లో పొందుపరిచిన చారిత్రక కట్టడాలైన ప్రదేశాలను సందర్శించిన విద్యార్థులు కట్టడాల ప్రాధాన్యతను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు .ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి యాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ చదువంటే కేవలం పుస్తకాల్లో ఉన్న అంశాల్లే కాకుండా బాహ్య ప్రపంచంలో సహజంగా జరిగే విషయాలను కూడా అర్థం చేసుకునేలా విద్యార్థుల్లో నిబిడీకృతమై ఉన్న సృజనాత్మక అంశాలను వెలికి తీసేందుకు జీవన వైవిధ్యం, సంస్కృతి సాంప్రదాయాలు, భౌగోళిక మార్పులను విద్యార్థులు గ్రహించాలనే లక్ష్యంతో విజ్ఞాన విహార యాత్రను ఏర్పాటు చేశామన్నారు.పుస్తకాల్లో చదివిన దాని కంటే ప్రత్యక్షంగా చూసిన దానిని విద్యార్థులు ఎక్కువగా గుర్తుపెట్టుకుంటారని, ఇలాంటి చారిత్రక ప్రదేశాలను చూపించడం ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభూతుని పొందడమే కాక విజ్ఞానాన్ని పొందుతారని అన్నారు.ఈ విహారయాత్రలో విద్యార్థులతో పాటు పాఠశాల కమిటీ చైర్మన్ కానిగంటి లావణ్య, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఉపాధ్యాయులు పద్మజ మనోజ్, అటెండర్ రాజమ్మ పాల్గొన్నారు.

# గంగిపల్లి శ్రీసరస్వతి విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి




**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లిలోని శ్రీసరస్వతి విద్యాలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు కరస్పాండెంట్ రంగు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కరీంనగర్ పట్టణంలోని ఆర్య సమాజ్ వేద పండితులచే సరస్వతి యజ్ఞ మహోత్సవాన్ని ఏర్పాటుచేసి 200 మంది విద్యార్థులకు బాసర నుండి తీసుకువచ్చిన పలక,బలపంతో ఉచితఅక్షరాభ్యాసాన్నినిర్వహించారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గంగిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీలు రంగు భాస్కరాచారి, చలిగంటి సంపత్, మాజీ ఉప సర్పంచ్ తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ లో దీప్తీస్ డిలీషియస్ సెంటర్ ప్రారంభోత్సవం...




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి3(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్‌లో మొట్టమొదటిసారిగా మిల్లెట్స్, గ్రెయిన్స్ తో తయారు చేసిన ఇడ్లీ, దోశ, పిండిలను రూపొందించే కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా రూపొందించిన దీప్తీస్ డిలీషియస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు కాచం దీప్తి,రజిత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రజలు బిజీ బిజీ లైఫ్ ను గడుపుతున్నారని అని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేందుకు వీలున్నా.సమయం సరిపోవడం లేదని డైటీషియన్, దీప్తీస్ డీలీషియస్ నిర్వహకురాలు అన్నారు. తాము ఇంట్లో తయారు చేసిన మిల్లెట్, గ్రెయిన్స్ ఇడ్లీ, దోశ పిండిలను హోమ్ డెలివరీ చేస్తామని అన్నారు.కొర్రలు, సామలు, అండుకొర్రలు, ఊదలు, మక్కలు, బొబ్బర్లు, ఆరికాలు, మినుములతో తయారు చేసి రకరకాల ఇడ్లీ, దోశ పిండీలను అందిస్తామని అన్నారు. సమయం దొరకని వారంతా ఆర్డర్ చేసినట్లయితే హోమ్ డెలివరీ చేస్తామని చెప్పారు. వీటిల్లో హై ఫైబర్ తోపాటు ప్రొటీన్స్ ఉంటాయని అన్నారు. హోం డెలివరీ కోసం 7207057543 ను సంప్రదియాలని కోరారు.

# వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం

## - మేడ్చెల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**శామీర్ పేట, ఫిబ్రవరి 03 (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు. మేడ్చెల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (61 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలపై బీసీ కాలనీ వాసులు కలెక్టర్‌కు కంప్లైంట్...

- పద్మశాలీలను ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు
- కలెక్టరేట్‌లో నేరుగా కలిసి ఫిర్యాదు చేసిన పద్మశాలి కులస్తులు
- అండగా నిలిచిన పద్మశాలి జిల్లా కమిటీ
- న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తం



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం బి.సి కాలనీ చెందిన పద్మశాలి కులస్తులు సోమవారం హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్యకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో నేరుగా ఆమెను కలిసిన బీసీ కాలనీకి చెందిన పద్మశాలి కులస్తులు కాలనీలో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, పద్మశాలి కులస్తులపై వేధింపులు, వారి ఆగడాలపై లిఖితపూర్వ ఫిర్యాదు తో పాటు కలెక్టర్ కు తమ గోడును వినిపించారు. 1987లో 122 మంది పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం రెండు గుంటల చొప్పున 14 ఎకరాలను కేటాయించి పట్టాలు పంపిణీ చేస్తే కొద్ది సంవత్సరాలుగా కమలాపూర్ లోని ఎస్సి కులానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి భూమి మాది అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి ఇబ్బందులు తట్టుకోలేక మానసిక వేదనకు గురవుతున్నామని, మాకు చావే శరణ్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా జాగల్లో ఇల్లు కట్టుకోవాలన్న వారు తరచూ అడ్డుపడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి ఆగడాలు తట్టుకోలేక మీకు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. వెంటనే వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడంతో పాటు, కబ్జా కు గురైన స్థలాలను సేకరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ పద్మశాలీల భూ కబ్జాల సమస్యకు అఖిలభారత హనుమకొండ పద్మశాలి జిల్లా కమిటీ అండగా నిలిచింది. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కబ్జా దారులపై చర్యలు తీసుకోకుంటే కమలాపూర్ లో పోరాటం చేస్తామని, నిరుపేద పద్మశాలి కులస్తులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని,చర్యలకు వెనుకాడిన యెడల పద్మశాలి కులస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ



ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణుగోపాల్, గజ్వేల్ రవీందర్, వావిలాల మురళి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.


# కరీంనగర్ కమాన్ ఫార్మసిని ప్రారంభించిన

## - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి3(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసినటువంటి కమాన్ ఫార్మసీని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ షాపు కమాన్ ఫార్మసి నిర్వహకులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఫార్మసి రంగంలో వీరు రాణించాలని ఈ ఫార్మసి ద్వారా ప్రజలకు సేవ చెయ్యాలని వారు ఆకాంక్షించారు. కరోనా సమయంలో నిత్యం భయపడ కుండా ప్రజలకు సేవ చేసిన ఫీల్డ్ మెడికల్ ఫీల్డ్ ప్రజలకు తమ హెల్త్ పట్ల అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు మందులను అందిస్తున్నది మెడికల్ ఫీల్డ్ అని ఇది పవిత్రమైన రంగం అని అన్నారు. కరోనా సమయంలో వారు స్వయంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలకు కాపాడటానికి 24 గంటలు పనిచేసి మందులను ప్రజలకు అందించారో మన అందరికీ తెలుసని అ సమయంలో కుటుంబ సభ్యులే మన వద్దకు రావాలంటే భయపడే పరిస్థితులలో కూడ ప్రజలకు సేవ చేసిన మెడికల్ రంగంలోకి, ప్రజలు ఇప్పటికీ ఏ ఆరోగ్య సమస్య వచ్చిన హాస్పిటల్ కంటే ముందుగా మెడికల్ షాపులకు వద్దకు వెళ్లి మాకు ఇలా ఆరోగ్య సమస్య ఉందని ముందుగా వెళ్ళేది మెడికల్ షాపులకే,ఈ కమాన్ ఫార్మసి వ్యాపారం బాగా వృద్ధి చెందాలని వారికి మనస్ఫూర్తిగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, శాసనమండలి మాజీ సభ్యులు నారదసు లక్ష్మణరావు, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్, సుడా మాజీ చైర్మన్ జీవి రామకృష్ణారావు, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, తాటి ప్రభావతి, షర్ఫోద్దీన్, నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్, పొన్నం అనిల్ గౌడ్, మైఖేల్ శ్రీనివాస్, దండబోయిన రాము, మడిపల్లి వినీత్, పూసల రణదీర్, రమేష్ గౌడ్, అవుదుర్తి విజయకుమార్, బలసురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కోతిరాంపూర్ అల్కాపూర్‌లో ఇంటి నెంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి3(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ లోని అల్కాపురి కాలనీలో హౌస్ నంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, లోగడ ఇక్కడి ప్రాంతంలో నకిలీ దస్తావేజుల మూలంగా నష్టపోయిన ప్రజలు, కొనుగోలుదారులు ఎంతోమంది నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని , ప్రజలు నష్టపోకుండా అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని సోమవారం రోజున 9వ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మాసం గణేష్ జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా అల్కాపూర్ లో తప్పుడు ఇంటి నెంబర్ను ఆధారంగా చేసుకుని స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిది అధికారాన్ని అడ్డం పెట్టుకుని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూములు అమ్మకాలు చేపడుతున్న విషయాన్ని లోబడనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అయినా కూడా ప్రస్తుతం ఇక్కడి అల్కాపురి ప్రాంతంలో ఇంటి నెంబర్ 8 - 6- 359 /ఎ /2/ ఎ /ఎ/1 రేకుల కప్పు గలదానిపై రిజిస్టర్డ్ దస్తావేజును సృష్టించి విక్రయాలు చేపట్టారని, అసలు ఇంటి నంబర్ పై అనుమానం ,సందేహాలు ఉన్నాయని, ఆ ఇంటి పక్కనే ఉన్న ఇంటి నెంబర్ 8 -3-359 /ఎ /2 /ఎ గల సిరిస్ తో ఉందని, . ఇంటి పక్కనే ఒక సిరీస్ లేకుండా నంబర్లు ఎలా కేటాయించారో తెలియని పరిస్థితి ఉన్నందున ఈ ఇంటి నంబర్ పై , రిజిస్టర్ దస్తావేజు పై విచారణ జరపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఏదో ఇంటి నెంబర్ను సృష్టించి అల్కాపురిలో ఇలాంటి విక్రయాలు జరుపుతు తప్పుడు దస్తావేజులు సృష్టిస్తున్నారని, అందుకే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలు కొనుగోలుదారు నష్టపోకుండా తగిన నివారణ చర్యలు చేపట్టగలరని మాసం గణేష్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వాలు మారినా మారని కార్మికుల జీవితాలు

- కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం
- భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు స్వామి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాలు మారడం లేదని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. సోమవారం పెద్దపెల్లి జిల్లా ప్రెస్ క్లబ్ లో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వెల్ఫేర్ బోర్డు నుంచి రావలసిన సంక్షేమ పథకాలను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టాలనుకుంటున్నారని, అలా చేస్తే ఇన్సూరెన్స్ సంక్షేమ పథకాలు కార్మికులకు అందకపోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గత నాలుగు నెలలుగా ఒక క్లైమ్ కూడా అప్రూవ్ కావడం లేదన్నారు. ప్రవేట్ పరం చేయాలన్న ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకుని కార్మికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు, జనరల్ సెక్రెటరీ భైరీ శంకర్, కుంభం లక్ష్మీనారాయణ, ఇటిక్యాల సుధాకర్, పల్లెర్ల మల్లేశం, గుంటి సంతోష్, గడ్డం శంకర్, శ్రీనివాస్, పెద్దపల్లి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, ఎలిగేడు మండల అధ్యక్షులు ఏసుదాసు, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు మధుకర్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కొడిపాకస్వామి, మంథని మండల అధ్యక్షులు నామని పుల్లయ్య, రామగిరి మండల అధ్యక్షులు తొగరి చంద్రయ్య, సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు మాటేటి మదనయ్య, ముత్తారం మండల అధ్యక్షులు కోలనీ కుమారస్వామి, సీనియర్ కార్మిక నాయకులు ఆరెపల్లి రత్నం, తాటిపాముల నర్సయ్య, శ్రీనివాస్ తదితర కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** కమాన్ పూర్ (గుండారం) ప్రభుత్వ కళాశాలలో సీసీ కెమెరాలు సోమవారం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ తెలిపారు. ఐ పి కి పరీక్ష ల నిర్వహణ కోసం అన్ని ప్రయోగ శాలలతో పాటు గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోవు ఇంటర్ అన్ని పరీక్షలను సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోవు ఇంటర్ పరీక్షలు కొరకు ముందస్తు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# వసంత పంచమి' చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టిన రోజు

- ప్రగతి పాఠశాలలో వసంత పంచమి వేడుకలు
- పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి దంపతులు పూజా కార్యక్రమం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 03:** రామగిరి మండలం ప్రగతి పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని సరస్వతీ అమ్మవారి జన్మదినం కాబట్టి వసంత పంచమి ఉత్సవాలను అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సరస్వతీ అమ్మవారి జన్మదినం కాబట్టి వసంత పంచమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు వేద పండితులచే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఆబ్బు కేశవ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు సరస్వతీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. వసంతపంచమి ఈరోజున చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తే వారికి మంచి చదువులు వస్తాయని భక్తులు నమ్ముతారు. అందుకే వసంత పంచమి రోజున దేశ వ్యాప్తంగా ఉన్న సరస్వతి దేవాలయాలు అన్నీ భక్తులతో కిటకిట లాడుతూ ఉంటాయి. చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన ఘటనలో బాలుడిని కనిపెట్టి అదుపులోకి తీసుకున్న

## సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ ,ఎస్సై నరేందర్ రెడ్డి...

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి3(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండన్నపల్లి గ్రామ శివారులో గత నెల 27 వ తేదీన గుర్తుతెలియని హత్యగావించబడిన మహిళా మృతదేహం కలదని సమాచారం మేరకు, ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగేల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. విచారణలో భాగంగా మృతదేహం గురుంచి మీడియా ద్వారా ప్రకటన తెలపగా మృతురాలు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఖాసీంపేట కు చెందిన మమత (25) అని గుర్తించిన పోలీసులు, భర్త భరత్ మరియు అతని బంధువులు మృతదేహాన్ని గత నెల 29వ తేదీ స్వాధీనం చేసుకుని అంత్యక్రియలు నిర్వహించుకున్నారు. ఇదిలా ఉండగా మృతురాలు మరియు ఆమె భర్త అయిన భరత్ ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారని, వారికి నాలుగు సంవత్సరాల బాలుడు సంతానం కలదని తెలిసింది. అయితే భార్యభర్తల ఇరువురికి మనస్పర్థాల కారణంగా ఇరువురు గత 4 నెలల నుండి వేరు వేరుగా జీవిస్తున్నారని, అయితే మృతురాలు తన కొడుకు (4) తో కలిసి మంచిర్యాల లోని ఆమె బంధువుల ఇంటిలో నివసిస్తున్నదని తేలింది. గత నెల 25 న మంచిర్యాలలోని



బంధువుల ఇంటి నుండి బయటకెళ్ళాస్థానని బాలుడితో సహా బయటకు వెళ్లిన మమత హత్య గావించబడి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ శివారులో శవమై తేలింది. ఈ ఘటనలో మృతురాలైన మమత తల్లి వెంట వున్న బాలుడు అదృశ్యమయ్యాడు. విషయం తెలుసుకున్న గంగధార పోలీసులు చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ , గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరికొంత సిబ్బంది తో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు ఐదు రోజులపాటు శ్రమించి తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై లో ఒక హెూటల్ నందు నిందితులు తలదాచుకున్నారని , వారితో పాటే బాలుడు కూడా ఉన్నాడని గుర్తించి ఆదివారంనాడు పథకం ప్రకారం వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా, అది గ్రహించి అప్రమత్తమైన నిందితులు బాలుడు అక్కడే హెూటల్ రూమ్ లో వదిలేసి పారిపోయారు. బాలుడుని జాగ్రత్తగా అదుపులోకి తీసుకుని కరీంనగర్ తీసుకువచ్చామని చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ తెలిపారు. ఆ బాలుడిని సోమవారం నాడు కరీంనగర్ రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో బాలుడి నానమ్మ మరియు తాతయ్య లయిన మేడ రాంచందర్ ,మేడ లక్ష్మీ లకు రూరల్ ఏసీపీ కార్యాలయంలో అందించారు. ఈ కేసు కు సంబందించిన విచారణ ఇంకా కొనసాగుతున్నదని ఈ హత్యకు ద కారణమైన నిందితులని అతి త్వరలో పట్టుకుంటామని, ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు మీడియా ద్వారా ప్రజలకు తెలుపుతామని సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జీతం కోసం రావడం లేదు పట్టభద్రుల జీవితాలు బాగు చేయడానికి వస్తున్న ఆగం కాకండి ఆలోచించండి

## - ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి3(ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా మంచిర్యాల బెల్లంపల్లిలో ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం, పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించి తనకు మద్దతు ఇవ్వాలని కోరిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఈ కార్యక్రమంలో సింగరేణి క్యాలరిస్ ఉన్నత పాఠశాల సంబంధించిన సుమారు 120 మంది ఉపాధ్యాయులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కలిసి వారి యొక్క సమస్యలను విన్నవించుకున్నారు తెలంగాణ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో మొత్తం తొమ్మిది సింగరేణి క్యాలరీస్ పాఠశాలలు ఉన్నాయని వాటిలో సుమారుగా 120 మంది ఉపాధ్యాయులు పని



చేస్తున్నారని వీరికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని అలాగే 12 నెలల జీతం వచ్చేలా కృషి చేయాలని కోరారు వాళ్ల కోరికను సానుకూలంగా స్పందించిన పట్టభద్రుడు ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు డి.ఇ.ఓ.ఆర్.జె.డి సంబంధిత శాఖలతో మాట్లాడి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జనాభా పరిశోధన కేంద్ర సిబ్బంది

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్నారం సబ్ సెంటర్ ను జనాభా పరిశోధన కేంద్రం సిబ్బంది సోమవారం సందర్శించి తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించి హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై, గర్భిణీ స్త్రీలను, బాలింతలను పరీక్షించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తప్పనిసరిగా వైద్య సేవలను అందించాలని రక్త ప్రసరణ, డయాబెటిక్, క్యాన్సర్ రోగులకు తప్పనిసరిగా వైద్య సేవలు అందిస్తూ వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జనాభా పరిశోధన కేంద్ర సిబ్బంది వైద్యులు వి శ్రావణ్ కుమార్(తమిళనాడు),వైద్యులు. సనా



జవేరియా, స్థానిక వైద్యాధికారి వైద్యులు సల్మాన్, డిపిఓ టి స్వామి, ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ. బాదావత్ రాజు నాయక్, వైద్యురాలు మానస, సూపర్వైజర్లు జుబీర్, స్నేహలత, ఏఎన్ఎం విజయ ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా..?

కొత్తిమీర నీరు ఎసిడిటీ, పిత్తాను తగ్గించడంలో చాలా మేలు చేస్తుంది. కొత్తిమీరలోని గుణాలు పొట్టకు మేలు చేస్తాయి. కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపులో యాసిడ్ స్థాయి తగ్గుతుంది. ఎసిడిటీ వల్ల వచ్చే మంట, నొప్పి తగ్గుతుంది. కొత్తిమీరలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది అసిడిటీ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర నీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కొత్తిమీరలో అధిక పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొత్తిమీర గింజలలో ఉండే థైమోల్ అనే పదార్థం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే జీర్ణ రసాల స్రావాన్ని పెంచుతుంది. అలాగే, కొత్తిమీర నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. బరువు నియంత్రణ, బరువు తగ్గడంలో కొత్తిమీర నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొత్తిమీరలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది. ఆకలి దప్పులను తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. కొత్తిమీరలో ఉన్న పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. థైరాయిడ్ సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది. కొత్తిమీర ఆకులు, కాండం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి సరైన థైరాయిడ్ పనితీరుకు సహాయపడతాయి. మీరు దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే అద్భుత ఫలితం ఉంటుంది. కొత్తిమీరలో గ్లైసెమిక్ 33 మాత్రమే ఉంది. ఇది చాలా



తక్కువ. అటువంటి పరిస్థితిలో, ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా చెప్పవచ్చు. పచ్చి కొత్తిమీర శరీరంలో చక్కెర స్థాయిని తగ్గించి, ఇన్సులిన్ మొత్తాన్ని పెంచుతుంది. అలాగే, రక్తంలో చక్కెర తక్కువగా ఉంటే కొత్తిమీర నీటిని తాగకూడదు. అది రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది.

# అవిసె గింజలతో ఆరోగ్యమే కాదు..


## ఇలా వాడితే మెరిసే అందం మీ సొంతం!




మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు అవిసె గింజల్లో ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబెటిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు, ప్రతిరోజూ అవిసె గింజలతో చేసిన ఆహారాన్ని తినడం వల్ల వాటిని అదుపులో ఉంచుకోవచ్చు. మన శరీరానికి ఎంతో అత్యవసరమైన ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు అవిసె గింజల్లో ఉంటాయి. ఇవి పిల్లలకు, పెద్దలకు, గర్భిణులకు చాలా అవసరం. అవిసె గింజలతో చేసుకుంటే రోజుకో లడ్డును తినవచ్చు. ఇది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఫేస్ ప్యాక్: ఒక టీస్పూన్ అవిసె గింజలను కప్పు నీటిలో వేసి అరగంట పాటు నానబెట్టాలి. తర్వాత చిన్న మంటమీద నీరంతా జెల్‌గా మారేవరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత జెల్‌ను ముఖానికి పట్టించాలి. కాసేపటి తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. రోజుకు ఒకసారి ఈ ప్యాక్ వేసుకుంటే చర్మంపై ఉన్న వాపు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. రోజ్ వాటర్‌తో: అవిసెలను నీళ్లలో నానబెట్టి మిక్సీలో వేసి పేస్టులా చేసుకోవాలి. ఆ పేస్టులో రోజ్ వాటర్ కలిపి ముఖానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల అవిసె గింజల్లో ఉన్న పోషకాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. స్క్రబ్ గా ఉపయోగపడుతుంది: చర్మంలో ఉండే మృత కణాలను తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచడానికి అవిసె గింజల పొడి మంచి స్క్రబ్‌గా ఉపయోగపడుతుంది. ఇందుకోసం ఒక కప్పులో అవిసె గింజల పొడి, ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకుని పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి. ఇలా చేస్తే చర్మం తాజాగా మారుతుంది. జుట్టు ఆరోగ్యానికీ: ఒక టీస్పూన్ అవిసె గింజల పొడిని చిన్న గిన్నెలో వేసి, ఒక గుడ్డును కొట్టి ఆ పొడిలో వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి, జుట్టుకు రాసుకుని అరగంట తర్వాత స్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు మెరుస్తుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

# షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచే దివ్యాస్త్రాలు..

## ఈ 5 జాగ్రత్తలు తప్పనిసరి!






డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఏడాది పొడవునా బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవడం సవాలుతో కూడుకున్న విషయం. ముఖ్యంగా వేసవిలో షుగర్ లెవెల్స్‌ను తగ్గించుకోవడం అంత సులువు కాదు. అందుకే డయాబెటిక్ రోగులందరికీ వేసవి కష్టకాలంతో సమానం. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో మీ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. వోక్‌హార్డ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మీరా.. డయాబెటిక్ రోగులను వేసవి ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. సాధారణంగా అధిక వేడి వల్ల అలసట, డీహైడ్రేషన్ వంటి కారణాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడం కష్టతరం అవుతుంది. అందుకే మధుమేహం ఉన్నవారు వేసవిలో మరింత జాగ్రత్తగా ఉంగాలి. ఎందుకంటే మధుమేహం ఉన్నవారు తమ శరీరంలోని నీటిని త్వరగా కోల్పోతారు. దీంతో సులభంగా నిర్జలీకరణానికి గురవుతారు. పైగా తక్కువ నీరు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీంతో రక్తనాళాలు, నరాల దెబ్బతినడం వంటి కొన్ని మధుమేహం సమస్యలు స్వేద గ్రంథులపై ప్రభావం చూపుతాయి. పైగా శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. ఇది హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్‌కు కారణమవుతుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతాయి. అందుకే వేసవిలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ కింది జాగ్రత్తలు తీసుకుంటే హాయిగా ఉండొచ్చు. ఔ వేసవిలో మధుమేహాన్ని నియంత్రించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు వీలైనంత హైడ్రేటెడ్‌గా ఉండాలి వేసవి కాలంలో అధిక వేడికారణంగా చెమట ద్వారా ఎక్కువ నీటిని కోల్పోతారు. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది. అందుకే ఈ కాలంలో నీరు ఎక్కువగా తాగాలి. తద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. కానీ చక్కెర కలిపిన తీపి పానీయాలకు దూరంగా ఉండాలి. ఆల్కహాల్ కెఫిన్ వద్దు ఆల్కహాల్, కెఫిన్ ఆధారిత పానీయాలు నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఎందుకంటే ఇవి అధిక మూత్రవిసర్జనకు కారణం అవుతాయి. ఈ పానీయాలు శరీరంలో నీటిని కోల్పోవడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తాయి. కాబట్టి అలాంటి డ్రింక్స్ తీసుకోవడం తగ్గించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి వేసవిలో రక్తంలో చక్కెర స్థాయిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలి. వేడి వాతావరణంలో హృదయ స్పందన రేటు పెరిగి, అధిక చెమటలు పట్టవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఇన్సులిన్ మోతాదును మార్చుకోవాలి. ఇన్సులిన్ మోతాదును మార్చాలనుకుంటే వైద్యుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. శారీరకంగా చురుకుగా ఉండాలి శారీరకంగా చురుకుగా ఉండటం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఈ కాలంలో యాక్టివ్‌గా ఉండటానికి ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయాలి. ఇలాంటి చిన్నపాటి వ్యాయామాలు చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులు వస్తాయి. అందుకే వ్యాయామాలు చేసే ముందు, పూర్తి చేసిన తర్వాత దాన్ని పరీక్షించుకోవాలి. ఎండలో బయటకు వెళ్లకపోవడం బెటర్ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి వేసవి ఎండల నుంచి మిమ్మల్ని మీరు వీలైనంత ఎక్కువగా రక్షించుకోవాలి. వడదెబ్బ శరీరాన్ని ఒత్తిడికి గురి చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఒకవేళ తప్పనిసరైతే చర్మానికి సన్ స్క్రీన్ రాసుకోవడంతోపాటు వడదెబ్బను నివారించడానికి టోపీ, సన్ గ్లాసెస్, గొడుగుతో బయటకు వెళ్లాలి. అలాగే, శరీరంలోని బహిర్గత భాగాలను కవర్ చేసేలా చూసుకోవాలి.

# ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్

## ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా మారుతోంది

## ఏఐ సాంకేతికతలో ముందు వరుసలో ఇండియా

## వికసిత భాతర్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

## మీడియాతో సిఎం చంద్రబాబు వెల్లడి




న్యూఢిల్లీ : ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్ మారబోతోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా భారత్ మారనుందని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికతలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. బీజేపీ, ఎన్డీఏకు ఎందుకు ఓట్లు వేయాలో చెప్పడానికి ఢిల్లీ వచ్చానని అన్నారు. ఢిల్లీ చూసిన ప్పుడు అందరిలో ఒక అభిప్రాయం వస్తుందని.. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం, రాజకీయం కాలుష్యం ఆరోగ్యానికి హానీకరమన్నారు. ఢిల్లీలో కలుషితమైన నీరు ఉందని.. యమున కలుషితం అయిపోయింద న్నారు. వికసిత భారత్ రియాలిటీ అని చెప్పుకొచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మారుమోగుతోందని తెలిపారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించబోతోందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారని తెలిపారు. పవర్, ఇన్సూరెన్స్, మైనింగ్ సహా పలు రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని. పలు రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఏపీలోనే తొలిసారి విద్యుత్ రంగం సంస్కరణలు తీసువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తుందని.. అన్నదాత, యువత, మహిళలు ఈ బడ్జెట్ ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఇప్పటికే దేశ జనాభా లో 50శాతం కంటే ఎక్కువ ఆధారపడి ఉన్నారన్నారు. దీనిపై ఫోకస్ పెంచడం ద్వారా భారత్ ఫుడ్ సప్లయ్ చైన్‌లో గ్లోబల్ లీడర్ అవుతుందన్నారు. ఈరోజుల్లో వర్క్ ఫ్రమ్ హోం సాధారణం అయిపోయిందని.. ఇంట్లో కూర్చుని మరోవైపు వ్యవసాయం పర్యవేక్షించుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ బ్జడెట్ ద్వారా మరింత ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చారని.. సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు లేకుండా స్వయం సమృద్ధి కుటుంబ స్థాయిలో సాధ్యపడుతుందన్నారు. 'చాలా కాలం క్రితం ఒక మాట చెప్పా.. కమ్యూనిజం అయిపోయింది.. ఇప్పుడు టూరిజం మాత్రమే మిగిలి ఉంది అని. ఇప్పుడు అదే జరిగింది. చైనాలో కూడా అనుసరిస్తున్న విధానం కమ్యూనిజం కాదు. సరైన నాయకత్వంలో సరైన దిశలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌లో రెండూ ఫెయల్యూర్ మోడల్స్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో డ్రైనేజీ వాటర్, డ్రింకింగ్ వాటర్ కలిసిపోతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలని అనుకున్నారని.. కానీ ఢిల్లీలో ఆ పథకాన్ని అమలు చేయలేదని.. అలా చేస్తే క్రెడిట్ మోడీకే వెళ్తుందని చేయలేదని అన్నారు. స్వచ్ఛ భారత్ కూడా అమలు చేయలేదని.. ఢిల్లీలో ఎక్కడ చూసినా దుర్గంధమే... చెత్తాచెదారమే అని విమర్శించారు. ఢిల్లీలో కొత్త మౌలిక వసతులు ఏవైనా కల్పించారా? ఎప్పుడో కట్టినవే తప్ప కొత్త ప్రాజెక్ట్ ఏమీ లేవన్నారు. ఎవరైనా ఢిల్లీకి ఉపాధి అవకాశాల కోసం వస్తారని... కానీ ఇప్పుడు అందరూ ఢిల్లీ విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దావోస్‌లో అందరూ ఇండియా గురించి మాట్లాడుతున్నారన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్టానికి ఆక్సిజన్ ఇచ్చారని.. రాష్ట్ర అభివృద్ధికి ఇంకా కష్టపడాలని అన్నారు. గత పాలనతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని వ్యాఖ్యలు చేశారు. బ్జడెట్‌లో రాష్టానికి కొంత ప్రయారిటి ఇచ్చారన్నారు. బ్జడెట్‌లో ఏం ఇచ్చారని కొందరు అంటున్నారని.... మన పేరు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 16 వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చర్చిస్తానని.. లోటు బ్జడెట్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని షహదారా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న చంద్రబాబు... షహదారా ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ఈరోజు ఏపీకి రానున్నారు సీఎం. నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు ఢిల్లీ నుంచి ఏపీ సచివాలయానికి చంద్రబాబు రానున్నారు. ఆర్టీజీతో పాటు ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల అమలుపై ఫీడ్ బ్యాక్‌పై సమీక్ష చేయనున్నారు.

# ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యత పెంచండి

## గత పాలకుల కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యం

## యాజమాన్యాలకు మంత్రి లోకేశ్ సూచన

అమరావతి : రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైనందున... ప్రాథమిక స్థాయి నుంచే పరివర్తనకు కృషి చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా సంస్కరణలు లేని ఇంటర్ విద్యలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెరగాల్సి ఉందన్నారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీఎఫ్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే రూ.571.96 కోట్లు విడుదల చేశామని.. రెండు, మూడు రోజుల్లో మిగిలిన రూ.216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని.. చర్చలు, సంప్రదింపుల ద్వారానే విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ (ఔజీసజీ ఒనీఐఐ) స్పష్టం చేశారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్‌తో సమావేశమయ్యారు. కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పర్చూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లేస్‌మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలపాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజినీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును ఎప్పటికప్పుడు క్యాలెండర్ ప్రకారం విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులను సవరించాలని విజ్ఞప్తి చేశారు.

# జాతుల మధ్య ఘర్షణను రేపేలా సిఎం ఆడియో

## ఫోరెన్సిక్ విచారణకు ఆదేశించిన సుప్రీం

న్యూఢిల్లీ : జాతుల మధ్య వైరంతో ఈశాన్య రాష్ట్రం మణిపుర్ రగిలిపోతోంది. హింసను ప్రేరేపించడం వెనక ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ హస్తం ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆడియోలు కూడా లీక్ అయ్యాయి. ఈ ఆడియో క్లిప్‌కు సంబంధించి ప్రభుత్వ ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌కు సంబంధించి కొన్ని ఆడియోలు లీక్ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో హింసను ప్రేరేపించారని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఆడియో క్లిప్‌లను దేశంలోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్ అయిన 'ట్రూత్ ల్యాబ్స్' పరిశీలించిందని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. అందులోని వాయిస్.. సీఎం గొంతుతో 93 శాతం మ్యాచ్ అయినట్లు తేల్చిందన్నారు. వాదనలు విన్న అనంతరం.. ఈ ఆడియోలకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ సీఎఫ్ఎస్ఎల్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. కాగా.. జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరకాలంగా మణిపుర్ అట్టుడుకుతోంది. హింస కారణంగా ఇప్పటివరకు 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసను నిలువరించేందుకు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే హింసను ప్రేరేపించారంటూ సీఎం బీరేన్‌సింగ్‌పై ఆరోపణలు గుప్పుమన్నాయి.

# మంచు ఫ్యామిలీలో ఆస్తి చిచ్చు

## కలెక్టర్ ముందు హాజరైన తండ్రీకొడుకులు

హైదరాబాద్ : మంచు ఫ్యామిలీలో ఆస్తి తగాదాలు కొనసాగుతున్నాయి. ఆస్తి తగాదాలో భాగంగా సోమవారం మధ్యాహ్నం నటుడు మోహన్ బాబు, మంచు మనోజ్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లారు. డాక్యుమెంట్స్ తో కలెక్టరేట్ కార్యాలయం లోపలికి వెళ్లారు మనోజ్. కలెక్టరేట్ కార్యాలయంలోని మెజిస్ట్రేట్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎదుట విచారణకు హాజరయ్యారు . మోహన్ బాబు ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఇద్దరికీ నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే.. జనవరి 18న మోహన్ బాబు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రంగారెడ్డి జిల్లా జల్ పల్లిలో ఉన్న తన ఆస్థులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని .. తన నివాసంలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేసి తనకు అప్పగించాలని కలెక్టర్‌ను కోరారు. మనోజ్ జల్ పల్లిలోని ఫామ్ హౌస్ లో ఉంటున్నారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని కలెక్టర్ ను మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదు పై స్పందించిన జిల్లా కలెక్టర్.. పోలీస్ ల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్నారు. అనంతరం జల్ పల్లి లోని ఫామ్ హౌస్ లో ఉంటున్న మంచు మనోజ్ కి నోటీసులిచ్చారు కలెక్టర్. ఈ క్రమంలోనే మనోజ్ తన లీగల్ టీంతో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిశారు. ఆస్తుల వివాదంపై చర్చించారు. మళ్ళీ ఫిబ్రవరి 3న విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మనోజ్ ఇవాళ విచారణకు హాజరయ్యారు

# జనసేన కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

## భూకబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ

గుంటూరు : మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి జనవాణి కార్యక్రమం నిర్వహించారు.. భూ కబ్జాలు, ఆక్రమణలపై జనవాణికి ఫిర్యాదులు వెల్లువలా వచ్చినట్టు జనసేన ప్రకటించింది.. అయితే, వైసీపీ నేతల దందాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నట్టు చెబుతున్నారు.. మరీ ముఖ్యంగా రాయలసీమ జిల్లాల నుంచి భూబాధితులు క్యూ కడుతున్నారని జనసేన తెలిపింది.. ఈరోజు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనసేన జనవాణి కార్యక్రమం నిర్వహిస్తోంది.. భూ ఆక్రమణలు, రికార్డుల తారుమారుపై కూడా ఫిర్యాదు అందాయి.. భూ సమస్యలపై ఫిర్యాదులు వెల్లువలా వచ్చి పడుతున్నట్టు వెల్లడించారు.. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని వెనామపాలెంలో తమకు వారసత్వంగా వచ్చిన ఐదు ఎకరాల భూమిలో దూడల వెంకయ్య అనే వ్యక్తి వైసీపీ నేతల అండతో రికార్డులు తారుమారు చేసి ఆక్రమించారని.. మా భూమిని ఎ÷-లాట్లుగా మార్చేసి దొంగ డాక్యుమెంట్లతో 60 మందికి విక్రయించారని చంద్రకళ అనే మహిళ ఫిర్యాదు చేసింది.. ఇక, కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన సామెల్ తన తండ్రికి బ్రిటీష్ వారు ఇనాంగా ఇచ్చిన 12 ఎకరాల భూమిని గత ప్రభుత్వ హయాంలో హస్సేన్ రెడ్డి, టంగుటూరు రామిరెడ్డితో పాటు మరో నలుగురు కలిసి ఆక్రమించారంటూ జనవాణిని ఆశ్రయించారు.. ఇలా భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు జనవాణికి వచ్చాయి..

# కాంగ్రెస్‌లో పరిణామాలపై ఇప్పుడే చెప్పలేను

## సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తాఐ జగ్గారెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు మీటింగ్ పెట్టినట్టు వార్తలు వచ్చాయి.. కొన్ని విషయాలు ఇప్పుడే షేర్ చేయలేను.. సమయం సందర్భం వచ్చినప్పుడు చెప్తాను అన్నారు. పరిస్థితి చూస్తే ఇబ్బంది అనిపించినా బయటకు చెప్పలేనని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చెప్పినప్పటి నుంచి పార్టీ అంతర్గత విషయాలు మాట్లాడటం లేదు.. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు స్వేచ్ఛ ఎక్కువ ఉంటుంది.. ఇంపా÷-టర్గ÷ంట్ అయితే, సీఎం జోక్యం చేసుకుంటారు అని ఆయన వెల్లడించారు. మంత్రులకు స్వేచ్ఛ ఇవ్వాలనే ఆలోచనతో సీఎం ఉన్నట్టు ఉంది.. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇలాంటి ఇబ్బందులు ఉంటాయి.. నేను నిర్ణయం తీసుకునే ప్రోటోకాల్ పరిధిలో లేను.. కేవలం పార్టీ పరిధిలో ఉన్నాను అని జగ్గారెడ్డి తేల్చి చెప్పారు.ఇక, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ కి కానీ, పీసీసీ చీఫ్ కి కానీ సలహాలు ఇచ్చే ప్రోటోకాల్ లో లేను అని జగ్గారెడ్డి తెలిపారు. ప్రభుత్వం బద్నాం కావొద్దు.. పార్టీ ఇబ్బంది పడొద్దు.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది మాకు.. ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి.. ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్నా.. పాలనతో పాటు ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యేలను ప్రభుత్వం కాన్ఫిడెన్స్ లోకి తీసుకోవాలి.. ఓడిపోయిన వాళ్ళను పార్టీ నాయకత్వం చూసుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు.

# లావణ్య, రాజ్ తరుణ్‌ల వివాదం

## కేసులో నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయి అరెస్ట్

హైదరాబాద్ : లావణ్య రాజ్ తరుణ్ ల వివాదం ఆ మధ్య టాలీవుడ్ లో తీవ్ర దుమారం రేపిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. రాజ్ తరుణ్ తనతో విడిపోవడానికి కారణం మస్తాన్ సాయి అని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో లావణ్య పేర్కొంది. పలువురు అమ్మాయిలతో ప్రైవేట్ గా ఉన్న సమయంలో వీడియోలు రికార్డ్ చేసినట్లు మస్తాన్ సాయిపై ఆరోపణలు ఉన్నాయి.ప్రైవేట్ గా గడిపిన వీడియోలతో మస్తాన్ సాయి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నట్లు గుర్తించారు పోలీసులు. తనకు చెందిన కొన్ని వీడియోలను మస్తాన్ సాయి రికార్డ్ చేశాడని పేర్కొన్న లావణ్య.. వీడియోలను పోలీసులకు అందజేసింది. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ లో 200 వీడియోలకు పైగా ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. గతంలో వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయ్యాడు మస్తాన్ సాయి. అంతే కాకుండా గతంలో ఏపీలో కూడా డ్రగ్స్ కేసులో మస్తాన్ సాయిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికి మస్తాన్ సాయి అరెస్టుతో మళ్ళీ తెరపైకి వచ్చిన లావణ్య రాజ్ తరుణ కేసులో ఇంకెలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

# తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారు

హైదరాబాద్ : తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి వెల్లడించింది. ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహించ నుంది. తెలంగాణ పీజీ ఈసెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మార్చి 17 నుంచి 19 వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించారు.

# జడ్పీ గెస్ట్‌హౌజ్‌కు కంట్రాక్టర్ తాళం

## కాంట్రాక్ట్ బిల్లు 50 లక్షలు చెల్లించకపోవడంతో చర్యలు

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పట్టణంలోని జెడ్పీ అథిగృహంలో నడుస్తున్న తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేశారు. భవన నిర్మాణానికి సంబంధించిన బిల్లును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పట్టణంలోని జెడ్పీ అతిగృహ భవనాన్ని దానయ్య అనే కాంట్రాక్టర్ నిర్మించారు. దానికోసం రూ.50 లక్షలు వెచ్చించారు. భవన నిర్మాణం పూర్తయి చాలాకాలం అవుతున్నప్పటి కీ తనకు బిల్లు చెల్లించలేదని వాపోయారు. 'జెడ్పీ గెస్ట్‌హౌస్ భవన నిర్మాణానికి సంబంధించిన రూ.50 లక్షల బిల్లులు రావాల్సి ఉంది. ఎమ్మార్వో ఆఫీస్ శిథిలావస్థకు చేరుకోవడంతో జెడ్పీ గెస్ట్ హౌస్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని ఏఈ ఆదేశించారు. తీరా నిర్మాణం పూర్తయి చాలా రోజులు గడుస్తున్నా బిల్లుల విషయమై ఏఈ కానీ, ఇతర అధికారులు కానీ స్పందించడం లేదు. భవన నిర్మాణానికైన రూ.50 లక్షల అప్పుకు లక్షలకు లక్షలు మిత్తి అయింది. లక్షకు రూ.3 మిత్తి చొప్పున తీసుకొచ్చి కడుతున్నా. ఇదే ఆఫీస్‌లో నా 20 గుంటల భూమిని అమ్మి ఇక్కడే రిజిస్ట్రేషన్ చేయించా. వచ్చిన డబ్బుతో ఇక్కడే అప్పులు ఇచ్చినవారికి పంచాను. అయినా అప్పు తీరకపోవడంతో యంజాల్‌లో ఉన్న 120 గజాల ఎ÷-లాట్‌ను అమ్మాను. అయినప్పటికీ అప్పు తీరకపోవడంతో రుణాలు ఇచ్చినవాళ్లు ఇంటికొచ్చి గొడవ చేయడంతోపాటు తాళం పెట్టారు. ఆ బాధ ఏగలేక ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నించా. తలుపులు పలగొట్టి తన పిల్లలు రక్షించారు. ఐదు రోజులు దవాఖానలో చికిత్స తీసుకున్నా. ఉన్న భూమి పోయింది, ఎ÷-లాటు పోయింది. భార్యా పిల్లలకు, ఇంటికి దూరమైపోయిన. ఇప్పుడు కీసరలో రోజుకు రూ.800 కూలీకి కంప్రెషన్ బండి నడుపుకుంటూ బతుకున్నానని వాపోయారు. కాంట్రాక్టర్‌గా ఉన్న తాను రోజు కూలీగా మారిపోయాను' అని చెప్పారు. ఇప్పటికైనా దయతలచి తనకు రావాల్సిన డబ్బును ఇప్పించాలని కోరారు.

# చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

## ట్రస్ట్ తరఫున నాలుగు అంబులెన్సుల అప్పగింత

## సూద్‌ను అబినందించిన సిఎం చంద్రబాబు

అమరావతి : సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటింది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నానని అన్నారు. మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడపేందుకు డ్రైవర్లు కావాలి, మెయిన్‌టనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ఎ÷-లాన్ చేస్తున్నానని' చెప్పారు.

# ఇన్‌కమ్ ట్యాక్స్‌కు మద్దతుగా వడ్డీ రేట్లు తగ్గే సూచన

## ద్రవ్యోల్బణం కట్టడికి తప్పదంటున్న విశ్లేషకులు

ముంబయి : దేశీయంగా వృద్ధి నెమ్మదించిన వేళ వినియోగం పెంచేలా ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఊరటనిస్తూ కేంద్రం బడ్జెట్‌లో కీలక నిర్ణయం తీసుకుంది. రూ.12 లక్షల వరకు ఎలాంటి ఆదాయపు పన్నూ చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనికి ఊతం ఇచ్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు తగ్గించొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకవేళ అందరూ అంచనా వేస్తున్నట్లు ఆర్‌బీఐ వడ్డీ రేట్లు తగ్గిస్తే ఆ మేర గృహ, వాహన రుణాల వడ్డీ రేట్లు కాస్త తగ్గుముఖం పడతాయి. అదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సైతం బ్యాంకులు తగ్గిస్తాయి. ఏడాదిగా ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ లక్షిత పరిధి 6 శాతానికిలోపే ఉండడంతో వృద్ధికి బాటలు వేసేలా ఆర్‌బీఐ నుంచి రేట్ల కోత నిర్ణయం వెలువడొచ్చని అంచనా వేస్తున్నారు. 2023 ఫిబ్రవరి నుంచి రెపో రేటును 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగిస్తోంది. కొవిడ్ సమయంలో మే 2020లో వడ్డీ రేట్లు తగ్గించిన ఆర్‌బీఐ.. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు క్రమంగా పెంచుతూ 6.5 శాతం వద్ద గరిష్ఠ స్థాయికి చేర్చింది. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్‌గా కొత్తగా నియమితులైన సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో తొలి ఎంపీసీ భేటీ బుధవారం ప్రారంభం కానుంది. శుక్రవారం (ఫిబ్రవరి 7న) ఎంపీసీ సమావేశ నిర్ణయాలు వెలువడనున్నాయి. ఇప్పటికే మార్కెట్‌లో లిక్విడిటీ పెంచే చర్యలను ఆర్‌బీఐ చేపట్టిందని, ఇది వడ్డీ రేట్ల తగ్గింపునకు సంకేతంగా భావించొచ్చని నిపుణులు తెలిపారు. వృద్ధికి ఊతం ఇచ్చేలా బ్జడెట్ ప్రతిపాదనలకు మరింత బూస్ట్ ఇచ్చేలా ఆర్‌బీఐ నుంచి సానుకూల నిర్ణయం వెలువడొచ్చని ఆయన విశ్లేషించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 6.4 శాతం మేర వృద్ధి నమోదు కావొచ్చని కేంద్ర గణాంక కార్యాలయం అంచనా వేసింది. ఈ క్రమంలో బడ్జెట్‌లో ప్రకటించిన ఉద్దీపనలు సరిపోతాయని భావించడం లేదని, అందుకే ఆర్‌బీఐ విధాన నిర్ణయాల్లో వడ్డీ రేట్ల కోత ఉంటుందన్న అంచనాలు ఉన్నాయని ఇక్రాలో చీఫ్ ఎకానమిస్ట్ అదితీ నాయర్ పేర్కొన్నారు. అయితే, డాలరుతో రూపాయి మారకం విలువ మరింత దిగజారితే పరిస్థితులు మారొచ్చని చెప్పారు. అప్పడు నిర్ణయం ఏప్రిల్‌కు వాయిదా పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

ఖమ్మం :తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక జడ్పీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. భాజపా పాలిత రాష్ట్రాల్లో మాత్రమే నిధులు కేటాయించారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను విస్మరించారని ఆరోపించారు. రాష్ట్ర విభజన చట్టంలో కల్పించిన అంశాలు కేంద్రం ఏమాత్రం అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామను జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమకు అనుమతులు ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. రాజకీయ అవసరాలు తీర్చే రాష్ట్రాలకే కాకుండా అన్ని ప్రాంతాలకు బ్జడెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె : నిధి అగర్వాల్

అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు.





## రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరిన “సంక్రాంతికి వస్తున్నాం”

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.



## గ్రామీ అవార్డులో సత్తాచాటిన భారత సంతతి మహిళ

సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అందించే 67వ ‘గ్రామీ అవార్డుల’ ప్రదానోత్సవం అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ సంగీత దర్శకులతో పాటు సింగర్స్ హాజరై సందడి చేశారు. ఇక ఈ అవార్డు వేడుకలలో భారత సంతతికి చెందిన ఇండో-అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ అవార్డు అందుకుంది. చంద్రిక రూపొందించిన ‘త్రివేణి’ అనే ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్‌కి గాను పాప్ సింగర్ షకీరా అవార్డును అందుకోగా.. ఉత్తమ డ్యాన్స్ పాప్ రికార్డింగ్ విభాగంలో చార్లీ %శజశ% అవార్డును దక్కించుకుంది.



## ఇప్పుడు పోస్టర్‌తో బయట, త్వరలో పోస్టర్‌లో లోపట..

### ఆసక్తికరంగా మోనాలిసా పోస్టు

మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా ‘ది డైరీ ఆఫ్ మణిపూర్’ తో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది. ‘ఈ రోజు పోస్టర్ బయట. రేపు పోస్టర్ లోపల. కాలచక్రం అంటే ఇదే. త్వరలోనే ముంబైలో కలుద్దాం. అల్లు అర్జున్ పుష్ప-2’ అంటూ’ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.



## గోవా ఆత్మహత్య చేసుకున్న కబాలి నిర్మాత కేపీ చౌదరి

ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్ చేశాడు. అక్కడ కూడా లాస్ రావడంతో తనకు ఉన్న పరిచయాలతో సెలబ్రెటీలకు డ్రగ్స్ విక్రయాలు చేయడం మొదలుపెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి.హైదరాబాద్‌లోని వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ కేపీ చౌదరి నిందితుడిగా ఉన్నారు.

## ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.






Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com